RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 52 ఆదివారం 05 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## తెలంగాణ మద్యం దుకాణాలకు వారం రోజుల్లో 447 దరఖాస్తులు



2 లో

సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ

సోమవారం నుండి దరఖాస్తులు పెరిగే అవకాశం

అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో నిర్వాహకుల ఎంపిక

### బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ తర్వాత

## కవిత కీలక అడుగులు

- జాగృతికి కొత్త కమిటీ!
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ నేత లకావత్ రూప్ సింగ్‌కు బాధ్యతలు
- నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట అని కవిత వెల్లడి
- త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నట్లు ప్రకటన
- మహిళా జాగృతి జిల్లా అధ్యక్షులను కూడా నియమించిన కవిత




భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి సస్పెన్షన్‌కు గురైన కొన్ని వారాలకే ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కార్యకలాపాలను ముమ్మరం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తాను స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థను పునరుత్తేజపరిచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్థ రాష్ట్ర కమిటీకి నూతన సభ్యులను నియమించినట్లు వెల్లడించారు. ఈ నియామకాల్లో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కవిత తెలిపారు. కొత్తగా

- మిగతా 2 లో

## డల్లాస్‌లో దుండగుడి కాల్పులు హైదరాబాద్ విద్యార్థి మృతి

- అమెరికాలో దుండగుడి కాల్పుల్లో ఎల్బీనగర్‌కు చెందిన విద్యార్థి మృతి
- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా తక్షణమే చొరవ తీసుకోవాలన్న హరీశ్ రావు
- అమెరికాలో ప్రజ్వరిల్లిన తుపాకీ సంస్కృతి
- ఉదయం డాలస్ నగరంలో కాల్పుల ఘటన
- ప్రాణాలు కోల్పోయిన చంద్రశేఖర్
- చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాదులోని ఎల్బీనగర్
- బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అమెరికా పయనం




అమెరికాలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థి మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023 సంవత్సరంలో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. పెట్రోల్‌బంకులో చంద్రశేఖర్ పని చేస్తున్నాడు. ఇవాళ తెల్లవారుజామున డల్లాస్?లో ఓ దుండగుడు పెట్రోల్ పోసుకునేందుకు వచ్చి చంద్రశేఖర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో చంద్రశేఖర్ మృతి చెందాడు. ఎంతో

- మిగతా 2 లో

## 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు

- 'రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు
- దాన్ని ఇప్పుడు కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు
- దేశ యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, యాంత్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి 62 వేల కోట్ల విలువైన పథకాలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- దేశంలో యువతకు సంబంధించిన పలు పథకాలకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం
- దినితో దేశంలోని వెయ్యి ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, ఇంక్యుబేషన్ వంటి వసతులు కల్పించనున్నారు



ఆర్‌జేడీ పాలనలో బిహార్ విద్యాపరంగా వెనుకబడిందని, అందుకే వలసలు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఇలాంటి దుర్భర పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కార్ పురోగతి మార్గం పట్టించిందని ప్రశంసలు కురిపించారు. శనివారం బిహార్‌లో యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రారంభించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు."రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు. వాస్తవానికి ఇది ఓబీసీ నాయకుడైన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు సంబంధించిన గౌరవనీయ పదం. దాన్ని ఇప్పుడు కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాల పట్ల బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు ఎవరూ జన్ నాయక్ అనే బిరుదు ఇవ్వలేదు. కానీ అది ఆయన పట్ల ప్రజల ప్రేమకు ప్రతిబింబం అని మోదీ వ్యాఖ్యానించారు. దివంగత నేత కర్పూరి

- మిగతా 2 లో


## దేశం కోసం అవసరమైతే మేం సరిహద్దులు దాటుతాం

రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్

దేశానికి ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా దిగుతామని హెచ్చరిక

మతం ఆధారంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించలేదని వ్యాఖ్య



2 లో

## కనుమరుగయ్యాయనుకుంటే.. 40 ఏళ్ల తర్వాత కనిపించిన అరుదైన పక్షులు!



2 లో

చెన్నై అడయార్ తీరంలో రెండు అరుదైన పక్షి జాతుల ప్రత్యక్షం

దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కనిపించిన ఆయిస్టర్‌క్యాచర్, సాండర్స్ టెర్న్

ఒకప్పుడు తమిళనాడు తీరంలో విరివిగా కనిపించే పక్షులు

ఆవాసాల విధ్వంసంతో కనుమరుగైన వైనం

పర్యావరణ పునరుజ్జీవనానికి ఇది సంకేతమంటున్న నిపుణులు

## సమర్థ నాయకత్వం ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షం




2 లో

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రజల సమస్యలు విని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి
- వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను పెట్టిన ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేశామని పవన్ కల్యాణ్ తెలిపారు
- సమర్థ నాయకత్వం, ప్రణాళికాబద్ధ పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది

## సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది

- 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు, పవన్, లోకేశ్, మాధవ్
- డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.15,000 జమ
- ఏపీలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం
- ఒక్కో డ్రైవర్‌కు రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం
- మొత్తం 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 436 కోట్లు విడుదల
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శ్రీకారం
- ఆగస్టు 15న ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- ఆధార్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో స్టేటస్ తెలుసుకునే సౌకర్యం
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్న సీఎం చంద్రబాబు






తమది పేదల ప్రభుత్వం అని, ప్రతి పేదవాడి జీవితంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా దేశంలో ఎక్కడా లేని సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తున్నామని పేర్కొన్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ

- మిగతా 2 లో

## విశాఖ అన్నదానంలో అపశ్రుతి



2 లో

సీఎం చంద్రబాబు ఆవేదన

విశాఖపట్నం జాలరిపేటలో అన్నదాన కార్యక్రమంలో ప్రమాదం

మరుగుతున్న గంజి మీదపడి 16 మంది చిన్నారులు, మహిళలకు గాయాలు

ఆరుగురిని కేజీహెచ్‌కు తరలించి ప్రత్యేక చికిత్స

గాయపడిన చిన్నారులను పరామర్శించిన నేతలు

స్పందించిన సీఎం చంద్రబాబు.. కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు సేకరణ

బాధితులకు అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు


# సంపాదకీయం

## ప్రజాస్వామిక వెలుగుబాటలు



ప్రజాస్వామిక నాగరీకంలో ప్రజలను సుశిక్షితులను చేస్తున్న ప్రాథమిక పాఠశాల స్థానిక ఎన్నికల వ్యవస్థ. తెలంగాణ రాష్ట్రం మరోసారి ఈ ఎన్నికలకు సంసిద్ధమవుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలతో పాటు జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకూ రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించడంతో ఈ స్థానిక ఎన్నికలు మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. తొలుత పాలనా వ్యవస్థలో, దరిమిలా రాజకీయ రంగంలో కొత్త యువ నాయకత్వం ప్రభవించేందుకు ఈ ప్రజాస్వామ్య పోరు దోహదం చేయనున్నది. సుదూర గతంలో ప్రతి గ్రామమూ ఒక గణతంత్ర రాజ్యంగా విలసిల్లుతుండేది. గ్రామస్తులు సమష్టిగా నిర్ణయాలు తీసుకునేవారు. స్థానిక పాలనకు బాధ్యత వహించే గ్రామ పెద్దలను 'గ్రామిక'లుగా కౌటిల్యుని 'అర్థశాస్త్రం' పేర్కొంది. రాచరికాలు ప్రబలి, సామ్రాజ్యాలు విస్తరిల్లిన తరువాత, ముఖ్యంగా బ్రిటిష్ వలసపాలనలో ఆ గ్రామీణ అధికార వికేంద్రీకరణ వ్యవస్థ పూర్తిగా ఛిద్రమైపోయింది. 1992లో 73, 74 రాజ్యాంగ సవరణలతో స్థానిక ప్రభుత్వాలకు వినూత్న ప్రజాస్వామిక స్వరూప స్వభావాలు సమకూరాయి. అణగారిన సామాజిక వర్గాల వారు రాజకీయ అధికారంలో భాగస్వాములు అయ్యారు. మరీ ముఖ్యంగా మహిళా సాధికారితకు ఇతోధిక దోహదం చేకూరింది. పలువురు మహిళలు పంచాయత్ సభ్యులుగా ప్రారంభమై శాసనసభ, పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌవది ముర్ము రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావించి తీరాలి. 1997లో ఒడిషాలో ఒక ఆదివాసీ గ్రామ పంచాయత్ వార్డు సభ్యురాలుగా ఎన్నికైన ముర్ము ఆ రాష్ట్ర శాసనసభకు రెండుసార్లు ఎన్నికై ఆ తరువాత జార?ండ్ గవర్నర్‌గా పనిచేసి ఇప్పుడు భారత గణతంత్ర రాజ్య సార్వభౌమాధినేతగా ఉన్నారు. ఈ స్ఫూర్తిదాయక ఆదివాసీ విజయగాథ 73వ రాజ్యాంగ సవరణతోనే సుసాధ్యమయింది.ఇదలా ఉంచితే ప్రభుత్వాలు ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వాటి అమలులో చిత్తశుద్ధి పాటించడం అంతకంటే ముఖ్యం. గత సార్వత్రిక, తదనంతర అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రజాస్వామ్య నైతిక సూత్రమైన ఓటు హక్కు లక్షలాది ప్రజలకు లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ. ఆ విషయమై ఎన్నికల సంఘంకు వ్యతిరేకంగా పెద్ద పోరాటమే చేస్తున్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులన్న నిబంధనను కొనసాగిండం ముదావహం. అయితే సర్పంచ్, ఇతర వార్డు సభ్యులను ఏకాభిప్రాయంతో ఎన్నుకోవడాన్ని నగదు బహుమానాలతో ప్రోత్సహించే పద్ధతికి స్వస్తి చెప్పితీరాలి. ఎందుకంటే అది ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలహీనపరుస్తుంది. 'ప్రతి గ్రామం స్వావలంబనతో తన వ్యవహారాలను తానే నడుపుకోగలగాలి. ప్రపంచం మొత్తం ప్రతి కూలమయినా తననుతాను సంరక్షించుకోగలగాలి' అని గాంధీజీ పంచాయత్ వ్యవస్థకు ఆశయ నిర్దేశం చేశారు. ఈ ఆశయ సాధనకు మన 11వ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం ఒక ఆచరణాత్మక మార్గాన్ని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాలకు అభివృద్ధి సామర్థ్యం కలిగించడమే ఆ నిర్మాణాత్మక బాట. ఆధునికీకరణకు ప్రగతిశీల రాజకీయాలే ప్రాతిపదిక కావడమనేది స్వతంత్ర భారతదేశ చరిత్ర విశిష్టత. ఈ దృష్ట్యా దళితులు, గిరిజనులు, మహిళలు, వెనుకబడిన వర్గాల వారికి పాలనావ్యవస్థల్లోనూ రాజకీయ అధికారంలోనూ గణనీయమైన భాగస్వామ్యం కల్పించేందుకు దోహదం చేస్తూ ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ ఔన్నత్యానికి వెలుగు బాటలు వేయాలి.

# దేశం కోసం అవసరమైతే మేం సరిహద్దులు దాటుతాం



**మొదటిపేజీ తరువాయి** – భారత ప్రజల రక్షణ, దేశ సమగ్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం సరిహద్దులు దాటేందుకు కూడా సిద్ధంగా ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు.దేశానికి ముప్పు వాటిల్లితే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా వెనుకాడబోమని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా నిరూపించామని ఆయన అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ వైమానిక దాడులను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.పహల్గామ్‌లో ఉగ్రవాదులు పౌరులను వారి మతం ఆధారంగా కాల్చి చంపారని, అయితే భారత్ మాత్రం మతం కోణంలో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. పాకిస్థాన్ లేదా పీవోకేలో ఏ సైనిక లేదా పౌర సంస్థలపైనా భారత్ దాడి చేయలేదని గుర్తు చేశారు.

# తెలంగాణ మద్యం దుకాణాలకు వారం రోజుల్లో 447 దరఖాస్తులు




**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్రంలో మద్యం దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 26న ప్రారంభమైంది. శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 447 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. సోమవారం నుంచి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది.సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు రూ. 3 లక్షల డీడీ లేదా రూ. 3 లక్షలు చలాన్ల రూపంలో చెల్లించిన రసీదును జత చేయాలి.మొత్తం 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్ కులస్థులకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం కేటాయించారు. డీడీలు, చలాన్లను డీపీవో (జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి) పేరున తీయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. రిజర్వేషన్లు, దరఖాస్తుకు సంబంధించిన ఇతర వివరాలను తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

# సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది

**మొదటిపేజీ తరువాయి** –

కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రూ.436 కోట్లను 2.9 లక్షల ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు సాయం–పేద కుటుంబాలకు భరోసా: ఆటో డ్రైవర్లు ఎక్కువగా పేదవారేనని, వారికీ ఆర్థిక సాయం అందించడమే ఈ పథకం ఉద్దేశమని సీఎం తెలిపారు. "ఏడాదికి రూ.15,000 సాయం ఇవ్వడం వల్ల వారికి కొంత ఊరట లభిస్తుంది. ఇది పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్య" అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. "చెప్పిన పని చెప్పినట్లు చేసే ప్రభుత్వం కూటమిదే, ఎవరికి లంచాలు ఇవ్వకుండానే అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి" అని చంద్రబాబు తెలిపారు. రోడ్లను మరమ్మతులు చేశాం: గత ప్రభుత్వ పాలనలో రహదారులు గుంతలతో నిండిపోయాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చంద్రబాబు మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.2,000 కోట్లు ఖర్చుపెట్టి రహదారులను బాగు చేశామని చంద్రబాబు వివరించారు.

**కొత్త యాప్ తీసుకువస్తాం:** ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తులో ర్యాపిడో, ఉబర్ తరహాలో కొత్త యాప్ తీసుకువచ్చి డ్రైవర్లకు మెరుగైన వ్యాపారావకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఉన్న అమ్మాయిలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుతోందని చెప్పారు. "స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయింది. రాష్ట్రంలో మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారు" అని అన్నారు.వాట్సాప్ గవర్నెన్స్ అందరికీ ఉపయోగం: ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. దీని ద్వారా 750 ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి. సాంకేతికతను పేదల కోసం ఉపయోగించడం మా ప్రభుత్వ లక్ష్యం" అన్నారు. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా రక్షణ అందించే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు.సుపరిపాలన దిశగా ముందుకు: "సంపద సృష్టించి పేదలకు పంచడం, అదే మా సిద్ధాంతం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు. "గత ఐదేళ్లు విధ్వంస కాలం. దుర్మార్గులు అధికారంలో ఉంటే అభివృద్ధి శూన్యం. ప్రజలు అలాంటి శక్తులు తిరిగి రాకుండా కాపాడుకోవాలి" అన్నారు.సూపర్ జీఎస్టీతో ఆర్థిక భారాలు తగ్గాయి: "ప్రధాని మోదీ తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ప్రజలపై ఆర్థిక భారాలు తగ్గాయి. ధరలు నియంత్రణలోకి వచ్చాయి" అని చంద్రబాబు అన్నారు. అలాగే, గుజరాత్‌లో ఉన్న సుస్థిర పాలన మోడల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా దసరా, దీపావళి పండుగలను స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# సమర్థ నాయకత్వం ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షం

**మొదటిపేజీ తరువాయి** – ఆటో డ్రైవర్లకు ఆర్థిక లబ్ధి చేకూరడం కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరుగుతున్న ఈ 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎన్నో ఉన్నా ఆటో డ్రైవర్లకు చిన్నపాటి ఊరట కల్పించటమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. గ్రీన్ టాక్స్ భారం తగ్గించేందుకు మంత్రివర్గంలో సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించి మరీ తగ్గించారని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్ల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను పెట్టిన ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేశామని పవన్ కల్యాణ్ తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇబ్బందులను ఆటో డ్రైవర్లు మా దృష్టికి తీసుకొచ్చారని ప్రస్థావించారు. కూటమి ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టామని తెలిపారు. సమర్థ నాయకత్వం, ప్రణాళికాబద్ధ పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందని పవన్ వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రూ.436 కోట్ల భారాన్ని ప్రభుత్వం ఆనందంగా మోస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలు విని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**సమర్థ నాయకత్వం ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షం: పవన్ కల్యాణ్**

"వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇబ్బందులను ఆటో డ్రైవర్లు మా దృష్టికి తీసుకొచ్చారు. గ్రీన్ ట్యాక్స్ భారంపై ప్రముఖంగా ప్రస్తావిస్తే తగ్గించాం. కూటమి ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాం. సమర్థ నాయకత్వం, ప్రణాళికాబద్ధ పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రూ.436 కోట్ల భారాన్ని ప్రభుత్వం ఆనందంగా మోస్తోంది. ప్రజల సమస్యలు విని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

**ఆటోలో సింగ్‌నగర్‌కు :** అంతకముందు ఈ సభా కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లు ఉండవల్లి నుంచి సింగ్‌నగర్‌కు ఆటోలో వచ్చారు. అక్కడకు వచ్చిన చంద్రబాబు, పవన్, మాధవ్‌కు మంగళగిరి చేనేత కండువాలను కప్పి లోకేశ్ స్వాగతం పలికారు. కూటమి నేతలకు మద్దతుగా పెద్ద ఎత్తున మంగళగిరి ప్రజలు తరలివచ్చారు. బాణసంచా, తీన్‌మార్ డప్పులతో మంగళగిరి యువత సందడి చేశారు. లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లతో కలిసి ఖాకీ చొక్కాలను ధరించి నేతలు సభలో పాల్గొన్నారు.రూ.436 కోట్లు ఖాతాల్లో జమ: కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం అందించింది. తొలి ఏడాది 2,90,669 మంది డ్రైవర్లకు రూ.436 కోట్ల మేర ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఆటో డ్రైవర్లు 2.64 లక్షల మంది, ట్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మందికి లబ్ధి చేకూరనుంది. అర్హులై ఉండి పథకం అందకపోతే ఫిర్యాదుల స్వీకరణకు ప్రభుత్వం వ్యవస్థను ఏర్పాటు చేసింది.

# విశాఖ అన్నదానంలో అపశ్రుతి






**మొదటిపేజీ తరువాయి** – విశాఖపట్నం నగరంలో జరిగిన ఓ అన్నదాన కార్యక్రమంలో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. వేడి గంజి మీద పడటంతో 16 మంది చిన్నారులతో పాటు పలువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన శనివారం మధ్యాహ్నం జాలరిపేటలోని పిల్లా అప్పమ్మయ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద జరిగింది.దుర్గాదేవి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో చిన్నారులు, మహిళలు హాజరయ్యారు. ఆహారం పంపిణీ చేస్తుండగా, వంట ప్రదేశంలో ఉన్న మరుగుతున్న గంజి పాత్ర ప్రమాదవశాత్తు వారిపై పడింది. దీంతో అక్కడ ఉన్న చిన్నారులు, మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర గందరగోళం, ఆర్తనాదాలు మిన్నంటాయి.వెంటనే స్పందించిన స్థానికులు, నిర్వాహకులు క్షతగాత్రులను విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి (కేజీహెచ్) తరలించారు. వీరిలో ఆరుగురి పరిస్థితి కాస్త ఆందోళనకరంగా ఉండటంతో వారిని ఆసుపత్రిలో చేర్చుకుని ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నారు. మిగిలిన 10 మందికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యులు వారిని డిశ్చార్జ్ చేశారు.

**స్పందించిన సీఎం చంద్రబాబు**

ఈ ఘటనలో చిన్నారులు గాయపడడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంటనే విశాఖ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎలాంటి లోటూ రాకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.అటవిశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్.. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన చిన్నారులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో నిర్వాహకులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు

# 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు

**మొదటిపేజీ తరువాయి** –

ఠాకూర్‌కు గతేడాది మోదీ సర్కార్ భారతరత్న పురస్కారం ప్రకటించారు.

**నితీశ్ సర్కార్ భేష్?!**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ నితీశ్ సర్కార్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. బిహార్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కొత్త నిర్ణయాలు తీసుకుందని, గత 20 ఏళ్లతో పోల్చితే, వచ్చే ఐదేళ్లలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్యలను రెట్టింపు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. బిహార్ యువతకు స్వరాష్ట్రంలోనే ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నితీశ్ సర్కార్ ఆలోచన చేస్తోందన్నారు. 20–25 ఏళ్ల క్రితం బిహార్ విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం గురించి ప్రస్తుత యువతకు తెలియకపోవచ్చని, ఆర్జేడీ లక్ష్యంగా మోదీ విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ పాలనలో పాఠశాలలు మూతపడి ఉండేవని, ఉపాధ్యాయ నియామకాలు కూడా తక్కువగా జరిగేవని, అందుకే విద్యార్థులు రాష్ట్రం వదిలి ఇతర నగరాలకు వెళ్లాల్సి వచ్చేందని మోదీ అన్నారు. వేర్లు కుళ్లిపోతున్న చెట్టును పునరుద్ధరించడం చాలా కష్టమని, అయితే ఎన్?డీఏ సర్కార్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తోందన్నారు.

**యువత కోసం రూ.62వేల కోట్లు**

దేశంలో యువతకు సంబంధించిన పలు పథకాలకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి రూ.62వేల కోట్ల విలువైన పథకాలను దిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా ప్రారంభించారు. దేశంలో ఐటీఐల ఆధునికీకరణకు సంబంధించి 'పీఎం–సేతు' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.60వేల కోట్లు వెచ్చించనుంది. దీనితో దేశంలోని వెయ్యి ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, ఇంక్యుబేషన్ వంటి వసతులు కల్పించనున్నారు.

**ఒకేషనల్ కోర్సులకు ప్రాధాన్యం**

ప్రధాని మోదీ శనివారం 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 400 నవోదయ విద్యాలయాలు, 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 12 వందల ఒకేషనల్ స్కిల్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ స్కిల్ ల్యాబ్‌లలో ఐటీ, ఆటోమోటివ్, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, టూరిజం వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. మరోవైపు బిహార్‌కు సంబంధించిన పలు పథకాలను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 ఇచ్చే 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా బత్తా యోజన', 4 లక్షలు వరకూ వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్‌కార్డు' వంటి పథకాలను ఆయన స్వయంగా ప్రారంభించారు.

# కనుమరుగయ్యాయనుకుంటే.. 40 ఏళ్ల తర్వాత కనిపించిన అరుదైన పక్షులు!

**మొదటిపేజీ తరువాయి** – చెన్నైలోని పక్షి ప్రేమికులకు ఓ అద్భుతమైన, అరుదైన దృశ్యం కనువిందు చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత రెండు అరుదైన తీరప్రాంత పక్షి జాతులు నగరంలో మళ్లీ కనిపించాయి. ఆయిస్టర్‌క్యాచర్, సాండర్స్ టెర్న్ అనే ఈ పక్షులు ఇటీవల అడయార్ నదీ ముఖద్వారం వద్ద సందడి చేయడంతో పర్యావరణవేత్తలు, బర్డ్ వాచర్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. దాదాపు 40 ఏళ్ల తర్వాత చెన్నైలో వీటిని గుర్తించడం ఇదే తొలిసారి.ఒకప్పుడు తమిళనాడులోని పాయింట్ కాలిమెర్, కన్యాకుమారి వంటి తీర ప్రాంతాల్లో ఈ రెండు జాతుల పక్షులు విరివిగా కనిపించేవి. ఇక్కడి వాతావరణానికి ఎంతగానో అలవాటు పడి, ప్రతీ సీజన్‌లోనూ ఇక్కడికే వలస వచ్చేవి. అయితే, కాలక్రమేణా తీరప్రాంత విధ్వంసం, ఆవాసాలు దెబ్బతినడం, ఆహార కొరత వంటి కారణాలతో వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, చెన్నై పరిసరాల్లో దాదాపు కనుమరు గయ్యాయి. ఆయిస్టర్‌క్యాచర్ అనేది ఇసుక, బురద నేలల్లో గూళ్లు కట్టుకుని నివసించే సముద్ర పక్షి. ఇది చేపలు, పీతలు, నత్తలను ఆహారంగా తీసుకుంటుంది. ఇక సాండర్స్ టెర్న్ పక్షిని చాలాకాలం పాటు 'లిటిల్ టెర్న్' అనే మరో జాతిలో ఉపజాతిగా పొరబడటంతో దీని ఉనికిపై సరైన రికార్డులు లేవు. పట్టణీకరణ,కాలుష్యం,ఆక్రమణల వల్ల తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొం టున్నప్పటికీ, అడయార్ నదీ ముఖద్వారం ఇప్పటికీ అరుదైన వలస పక్షులను ఆకర్షించే జీవవైవిధ్యాన్ని కలిగి ఉండటం విశేషం. హిందూ మహాసముద్ర వలస మార్గంలో (ఇండియన్ ఓషన్ ఫ్లైవే) ఇది ఒక కీలకమైన కేంద్రంగా నిలుస్తోందని ఈ ఘటన రుజువు చేస్తోంది. చాలాకాలంగా కనిపించని పక్షులు తిరిగి రావడం పర్యావరణ వ్యవస్థ మెరుగుపడు తోందనడానికి ఒక సానుకూల సంకేతమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బురద నేలలను పునరుద్ధరించి, కాలుష్యాన్ని నియంత్రించడం ద్వారా ఒకప్పుడు ఇక్కడ కనిపించి కనుమరుగైన మరిన్ని జీవజాతులను తిరిగి తీసుకురావచ్చని సంరక్షకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతికి తనను తాను బాగుచేసుకునే శక్తి ఉందని ఈ పక్షుల పునరాగమనం నిశ్శబ్దంగా గుర్తు చేస్తోంది.

# డల్లాస్‌లో దుండగుడి కాల్పులు హైదరాబాద్ విద్యార్థి మృతి

**మొదటిపేజీ తరువాయి** – భవిష్యత్తు ఉన్న కుమారుడి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి : అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఎల్బీనగర్ విద్యార్థి పోలె చంద్రశేఖర్ మరణించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డల్లాస్?లో చంద్రశేఖర్ మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. చంద్రశేఖర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భౌతిక కాయాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న హరీశ్‌రావు**

వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా తక్షణమే చొరవ తీసుకోవాలన్న హరీశ్ రావు : ఎల్బీనగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ బీడీఎస్ పూర్తిచేసి పై చదువుల కోసం అమెరికాలోని డల్లాస్? వెళ్లి చదువుకుంటున్న సమయంలో ఈరోజు తెల్లవారుజామున దుండగులు జరిపిన కాల్పుల్లో దుర్మరణం పాలవడం అత్యంత విషాదకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు వనస్థలిపురంలోని టీచర్స్ కాలనీలో ఉన్న చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సునీత జగన్మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఉన్నత స్థాయిలో ఉంటాడనుకున్న కొడుకు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న అవేదన చూస్తే గుండె తరుక్కుపోతున్నదని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రశేఖర్ పార్థివదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని బీఆర్ఎస్ తరఫున ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ తర్వాత కవిత కీలక అడుగులు



**మొదటిపేజీ తరువాయి** – ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలోని 80 శాతానికి పైగా పదవులను బడుగు, బలహీన వర్గాల వారికి కేటాయించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ వర్గానికి చెందిన సీనియర్ నేత లకావత్ రూప్ సింగ్‌ను నియమించడం ఈ కోవలో కీలక పరిణామంగా భావిస్తున్నారు.సీనియర్ నేత హరీశ్ రావుతో పాటు మరికొందరిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై పలు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆమె తన సొంత సంస్థ అయిన జాగృతిని బలోపేతం చేయడంపై దృష్టి సారించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**రాష్ట్రవ్యాప్త పర్యటనకు ప్రణాళిక**

త్వరలోనే తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు కూడా కవిత తన ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాల్లోని మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలతో సమావేశమై వారి అభిప్రాయాలను, సూచనలను స్వీకరించనున్నట్లు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సలహాల ఆధారంగా కమిటీ మూడో, ఆఖరి దశ నియామకాలు ఉంటాయని పేర్కొన్నారు.అదేవిధంగా, మహిళా జాగృతి జిల్లా అధ్యక్షుల నియామకాలను కూడా కవిత పూర్తి చేశారు. యాదాద్రి భువనగిరికి పిట్టల శ్యామల, పెద్దపల్లికి హారిక రావు, హనుమకొండకు మంజుల రావు, వరంగల్‌కు నూకల రాణి, కరీంనగర్‌కు అంకం శివరాణి, జగిత్యాలకు దొనకొండ సుజాత, రంగారెడ్డికి బండారి లావణ్య, నాగర్‌కర్నూల్‌కు చిలుక మంజుల రెడ్డి, మేడ్చల్‌కు తీనేత సంధ్యారెడ్డిని నియమించినట్లు తెలిపారు.

## దుర్గామాతకు అడ్డూరి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు



**సికింద్రాబాద్, తెలంగాణ ఛానల్ న్యూస్ :** దసరా పండుగ ను పురస్కరించుకుని దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫల్ మండి, బీదల బస్తి గార్డెన్ లో బంగారి సాయి కృష్ణ ఆధ్వర్యంలో దుర్గా మాత మండపానికి ముఖ్య అతిథిగా మినిస్టర్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అడ్లురి లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు అనంతరం వారిని సన్మానించిన బి బి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమానికి చిలకలగూడ సీఐ అనుదీప్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం గుండంపల్లి కి చెందిన బిట్ల హరీష్ ( 25000 ) కే లక్ష్మి ( 13000 ) రూపాయల గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు %ഢ% గ్రామ కమిటీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ వారు మాట్లాడుతూ.. ఆరోగ్య రీత్యా కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందినట్లయితే దానికి సంబంధిత బిల్లులను ఎస్ ఎన్ సి ఎల్ సర్టిఫికెట్ లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ పాస్ ఫోటో రేషన్ కార్డ్ బిల్లులను దరఖాస్తు చేసుకున్నట్లయితే అట్టి బిల్లులను పరిశీలించి కొంతవరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులను అందజేస్తుంది కావున ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలని నిరుపేద వారికి ఇది ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట మాధవులు మైదం వెంకన్న టి పద్మ నీలం బిక్షపతి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం చేసిన యం ఆంజనేయులు



**తెలంగాణ సేన అక్టోబర్ 04 లోకేశ్వరం :** లోకేశ్వరం: మండల కేంద్రంలో ఒక కార్యక్రమంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించిన ఫుడ్ బ్యాంక్ భైంసా వ్యవస్థాపకులు ఆంజనేయులు అట్టి ఆహార పదార్థాలను లోకేశ్వరం మండలంలోని లక్ష్మి నగర్ గ్రామంలోని దాదాపు 130 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు బాధలు ఎదురైనా నిరుపేదలకు చేసే అన్నదాన కార్యక్రమాన్ని ఆపేది లేదని అదేవిధంగా ఎక్కడైనా ఫంక్షన్లలో ఆహార పదార్థాలు మిగిలిపోయినచో పారవేయకుండా మా 9912267973 నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది

## బాసర గోదారమ్మ ఒడికి దుర్గామాతలు

### తొమ్మిది రోజులు పూజలు అందుకున్న అమ్మవారికి వీడ్కోలు పలుకుతున్న భక్తులు



**తెలంగాణ సేన అక్టోబర్ 04( బాసర )** : నిర్మల్ జిల్లా :బాసర పవిత్ర పుణ్యక్షేత్రం గల గోదారమ్మ ఒడికి దుర్గామాతలు చేరాయి. వివిధ అలంకారాల్లో కొలువుదీరిన అమ్మవారు తొమ్మిది రోజులు విశేషంగా పూజలు అందుకన్నారు. భక్తులు అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు. గోదావరి వంతెనపై వివిధ ప్రాంతాల నుండి నిజామాబాదు, కరీంనగర్, కామారెడ్డి, భైంసా ఇతర ప్రాంతాల నుంచి గోదావరి నదికి భారీగా నిమజ్జనం కోసం దుర్గాదేవి విగ్రహాలు తరలివచ్చాయి. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఘాట్లు బురదమయంగా మారడంతో భక్తులు చాలా ఇబ్బందిపడ్డారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో స్తానిక ఐ ఓ సి కార్యాలయం పక్కన ఉన్న కాలి ప్రదేశంలో ఘనంగా విజయదశమి వేడుకలు నిర్వహించారు గజ్వేల్ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వేడుకలకు పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ,గ్రామీణ ప్రాంతాల లోనికి ఆర్ ఎస్ ఎస్ వెళ్ళాలని ప్రతి ఒక్కరూ ఆర్ ఎస్ ఎస్ గురించి తెలుసుకోవాలని,చిన్న వయసు నుండే చిన్నారులకి దేశ భక్తి పెంచే విధంగా తల్లి తండ్రులు కృషి చేయాలని అన్నారు.

## కాకతీయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 04** : మండలంలోని చిన్నపాపయ్యపల్లె గ్రామ సమీపంలో ఉన్న సువర్ణ ఫంక్షన్ హాల్ లో ( 2013- 14) బ్యాచ్ కాకతీయ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హెడ్మాస్టర్ బద్దుల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ...పూర్వ విద్యార్థుల కృషి వల్ల విద్య సంస్థ ప్రతిష్ట పెరుగుతుందని పేర్కొన్నారు. పలువు రు పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చారు.తధానంతరం హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంగళరావు రాంబాబు ఉపాధ్యాయులు పోగుల రాజయ్య అజ్మత్ అలీ బండారి రమేష్ శ్రీపతి కిరణ్, తిరుపతి విద్యార్థులు మూదం మానస, పవన్, భరత్, సంతోష్ ,జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్.



**ముధోల్:అక్టోబర్ 04:తెలంగాణ సేన.:** ముధోల్:ముధోల్ మండల పాత్రికేయుడు రాహుల్ తండ్రి అయిన రాంజీ ఇటీవల మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ధైర్యాన్నిచ్చారు.ఎల్లవేళలా తాము అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సాగౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సుదర్శన్, మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, నాయకులు తాటేవర్ రమేష్, జీవన్, ధర్మపురి శ్రీనివాస్, నరేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క ఆశీస్సులు జాడి"కేనా !?

**గంగారం తెలంగాణ సేన. :** ఉమ్మడి కొత్తగూడ మండలం గంగారం ఏజెన్సీ ప్రాంతం ఒకవైపు విప్లవ పార్టీలు ఒకవైపు ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయాలన్న అన్న పిలుస్తుండు గుట్టకు రావాలి అని కబురు వచ్చేవి చాలా నిర్బంధం అలాంటి పరిస్థితుల్లో 1999 నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న ఉమ్మడి కొత్తగూడ మండలం ఆనాటి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జాడి వెంకన్న నేటి వరకు గ్రామ కమిటీలో పదవులు మండల కమిటీ అధ్యక్షులుగా మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా ఎన్నికయ్యారు ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంత ప్రజలను ఢిల్లీకి తీసుకువెళ్లి పార్టీ గొప్పతనాన్ని చూపించేవారు ఒకవైపు ఆర్థికపరమైన ఇబ్బందులు ఒకవైపు అణగారిన బడుగు బలహీన వర్గాలకు చెందినవారు చిన్ననాటి నుండి పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పనిచేసేవారు దొంతి మాధవరెడ్డి పోదం వీరయ్య బలరాం నాయక్





మంత్రి సీతక్క పార్టీ నేతల అడుగుజాడల్లో నడుచు కుంటూ పార్టీ లైన్ దాటకుండా ప్రజలకు దగ్గరై ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గ్రామ గ్రామాన అందించిన ఘనత వారికే చెందుతుంది గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ నాయకులను కొనిన అధైర్య పడకుండా జెడ్పిటిసి ఎంపిపి సర్పంచుల ను కైవాసం చేసుకుని" ఔరా" అనిపించారు నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన వారు చేతికి అవకాశాలు వచ్చిన ఎన్నో త్యాగం చేశారు ఇప్పుడు ఏజెన్సీ ప్రాంతం గంగారంలో జెడ్పిటిసి జనరల్ రిజర్వు ప్రకటించగానే వారు అక్క అడుగుజాడల్లో నడుచుకుంటూ .. ప్రతి గ్రామ గ్రామాన పర్యటన చేస్తున్నారు తప్పకుండా మంత్రి సీతక్క వారి ఆశీస్సులు కల్పిస్తే స్థానికంగా గంగారం కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉంటానని తెలిపారు. కష్టకాలంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొని ప్రతి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసి అందరికీ దీటుగా విజయవంతం చేయుటలో సిద్ధ హస్తులు జాడి వెంకటేశ్వర్లు .. నిత్యం ప్రజలలో ఉంటూ గంగారంలో వారి జీవితాన్ని రాజకీయకంగా సేవలందిస్తున్న వారికి కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

### రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి అభ్యర్థి కోసం కార్యకర్తల సలహాలు

కొత్తగూడ తెలంగాణ సేన : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం పోగుళ్లపల్లి క్లస్టర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి నీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని నిస్వార్థంగా పార్టీ అభ్యర్థి విజయం కోసం కష్టపడి విజయాన్ని సాధించి కార్యకర్తల గొప్పతనాన్ని చూపించాలి మన అభ్యర్థి విజయం సాధించినట్లయితే మనకు మన రాష్ట్ర మంత్రివర్యులు మన అక్క సీతక్క గారు ఉన్నారు కాబట్టి ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు నూటికి నూరు శాతం జరుగుతాయి ఇది ఒక సువర్ణ అవకాశం కష్టపడ్డ కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తుపెట్టుకుంటుంది తప్పకుండా భవిష్యత్తులో వారిని గుర్తించి పార్టీ వారిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది సంక్షేమ పథకాలు మనకు అందుతాయి కష్ట కాలంలోనే మనం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశాం ! ఈసారి భారీ మెజారిటీతో మన విజయాన్ని మంత్రి సీతక్కకు కానుక ఇవ్వాలని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం కార్యకర్తలు లేనిది కాంగ్రెస్ పార్టీ లేదు మీ అందరి ఆలోచన మేరకే అధిష్టానం ఎంపిటిసి అభ్యర్థిని నియమిస్తుందని కాంగ్రెస్ పార్టీ పోగుళ్ల పల్లి క్లస్టర్ %ഢ% కాంగ్రెస్




పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, డి భద్రయ్య , యాకయ్య గట్టి రమేష్ కుమార్ కిషన్ సాంబయ్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ను కలిసిన కొట్టాల యాదగిరి

**తెలంగాణ సేన ::** రాబోవు కాలమంతా బడుగులు, బహుజనులదే రాజ్యమని, అలాగే రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యత ఎంతో అవసరమని రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం పొందిన అనంతరం కల్వకుంట్ల కవితను కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల్లో ఐక్యత లోపించిన కారణంగానే రాజ్యాధికారానికి దూరం అవుతుండగా, వారిని చైతన్యం చేస్తూ సంఘటిత పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలని, ఇందుకు జాగృతి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కుతుండడాన్ని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతుండగా,



అన్ని పార్టీల్లోని బడుగు బలహీన వర్గాలు అధిష్టానాలను ఒప్పించేందుకు కృషి కోరారు. అయితే కామారెడ్డి డిక్లరేషన్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కోర్టులో అడ్డుకోవాలని చూస్తున్న వారికి తగిన రీతిలో జవాబు చెప్పాలని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలవుతుండగా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా కొన్ని పార్టీలు వ్యవహరిస్తూ తమ అనుచరులను కోర్టులో కేసులు వేయించినట్లు గుర్తు చేశారు. కాగా తమకు న్యాయస్థానాలపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతిని పటిష్టం చేసి సత్తా చాటుతామని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేస్తున్న కవితకు అన్ని వర్గాల నుండి సంపూర్ణ మద్దతు వస్తుండగా, రాష్ట్రంలో జాగృతి, కాంగ్రెస్, బిజెపి మినహా ఇతర పార్టీలు అంతర్ధానం అవుతాయని వివరించారు.

## అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు...


### హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకు ఇది పెద్ద కుట్ర
### ఆలయాన్ని మూసివేస్తే వేలాదిమంది హిందువులతో ఆందోళనలు
### పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి
### హిందువులకు విముక్తిని కల్పించండి
### ముస్లిం మసీదులలో ఎక్కడైనా హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా
### మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకు
### వేములవాడ ప్రెస్ మీట్ లో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఫైర్



**వేములవాడ, అక్టోబర్ 4 (తెలంగాణ సేన) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్య బట్టారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బంద చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన కోరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి,మరియు సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్,వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### అందరికీ ఆహ్వానం పలుకుతా
### మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్





**తెలంగాణ సేన అక్టోబర్ 04 ( భైంసా) :** ముధోల్ :మండల కేంద్ర ంలోని అష్ట గ్రామానికి చెందిన అప్పానోలా మురళి శనివారం భైంసా టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ముధోల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లె నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో బీజేపీ నుండి అప్పానోలా మురళి. కాంగ్రెస్ పార్టీలో చేరాడు కండ్వా వేసుకోవడం జరిగింది. అనంతరం మురళి మాట్లాడుతూ బిజెపి పార్టీలో ఎటువంటి అభివృద్ధి జరగదు అని ఊహించి మరియు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువం అభివృద్ధి కార్యక్రమాలు మరియు గతం లో ఎమ్మెల్యే గా ఉన్నపుడు శ్రీ నారాయణ్ రావు పాటిల్ హయంలోనే జరిగిన అభివృద్ధి పనులు తిరిగి 15 సంవత్సరాలు తర్వాత వారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి కావున వారి నేతృత్వంలోని అభివృద్ధి జరుగుతుందని అని అయినా తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే నేతృత్వంలో తను చేరుతున్నట్టు మాట్లాడారు. సురుగుల శ్రీనివాస్. సతీష్. ప్రణయ్ ముత్యం.తదితరులు బీజేపీ పార్టీ నుండి విడి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు జరిగాయి మరియు ఈ కార్యక్రమం లో ముధోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి నాయకులు రావుల శ్రీనివాస్. మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే. ముత్యం రెడ్డి. కుబీర్ మండలం అధ్యక్షులు బషీరుదిన్. సీనియర్ నాయకులు బంక బాబు. యూవ నాయకుడు పురం శెట్టి. రవి కుమార్ . శివాజీ. శ్రీనివాస్ . అనిల్. మీడియా కోఆర్డినేటర్ నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని వారంలోపు ప్రారంభించాలి



**ముధోల్:అక్టోబర్04(తెలంగాణ సేన) :** సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం వారం రోజుల్లోపు ఏర్పాటు చేయాలని ముధోల్ మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధర రూ 5300 ప్రకటించిందని కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే రైతులు దళారులకు విక్రయించకుండా లబ్ధి చేకురుతుందన్నారు. కొనుగోలు కేంద్రాన్ని ఆలస్యం చేస్తే ప్రైవేటు వ్యక్తులకు పంటలను అమ్ముకొని నష్టపోతారని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సోయా పంట తీవ్రంగా నష్టం వాటిలిందని, దీంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత



**ముధోల్, 04 అక్టోబర్ (తెలంగాణ సేన) :** మండలంలోని అష్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాతలు విరాళాలు అందజేయడం అభినందనీయమని మండల విద్యాధికారి గోపిడీ రమణారెడ్డి అన్నారు. శనివారం అష్ట గ్రామానికి చెందిన నిగ్వ శ్రావణ్ రెడ్డి రూ.20వేల ఆల్ ఇన్ వన్ ప్రింటర్ ను విరాళంగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామానికి చెందిన యువకులు ముందుకు రావడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునంద, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ఆదివారం 05 - 10 - 2025

# వేలుబెల్లి లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**కొత్తగూడ తెలంగాణ సేన :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం వేలుబెల్లి లో స్థానిక మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ వారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ మాట్లాడుతూ.. ఆనాడైనా ఈనాడైనా వేలుబెల్లి లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కార్యకర్తల ఉత్సాహం కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం.. రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ %డ% ఎంపీటీసీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సూచనల మేరకు కష్టపడిన వారికే పగ్గాలు అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా మనమందరం నిస్వార్థంగా పనిచేసి ఈ విజయాలను మంత్రి సీతక్కకు కానుకగా ఇవ్వాలని కోరారు.. గతంలో ఎన్నడూ లేని విధంగా మన అక్క సీతక్క .. వందల కోట్ల నిధులు మనకు ఇచ్చారు పూర్తిస్థాయిలో సిసి రోడ్లు , రహదారులు, శాశ్వత పరిష్కారం బ్రిడ్జి నిర్మాణం ఇలా చాలా అభివృద్ధి పనులను మన కాంగ్రెస్ పార్టీలో నే చేసుకుంటున్నాం దీనికి ప్రధాన కారణం మనకు మంత్రి సీతక్క అండగా ఉండడం మన గ్రామంలో క్లస్టర్ పరిధిలో సర్పంచి ఎంపీటీసీలు మనకు ఉన్నట్లయితే రానున్న ఏళ్లలో మండల కొద్దీ ప్రభుత్వ నిధులను మన గ్రామ అభివృద్ధి కోసం సొంతం చేసుకోవచ్చును ఇలాంటి సువర్ణ అవకాశం మళ్లీ మనకు రాదు కష్టకాలంలోనే కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశాం ఇప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేశాం ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి అన్నారు. మన విజయాలను మంత్ర సీతక్కకు కానుక ఇవ్వాలని ప్రతి ఒక్కరి నిస్వార్థంగా పనిచేయాలని అన్నారు. కష్టపడ్డ కార్యకర్త కు మంచి భవిష్యత్తు ఉంటుంది ప్రతి కార్యకర్త కష్టాన్ని అధిష్టానం గమనిస్తూ ఉంటుంది భవిష్యత్తులో కష్టపడ్డ కార్యకర్తలకు తగు గుర్తింపుతో పాటు ఉన్నత స్థానంలో ఉంటారు కార్యకర్తలు లేనిది ప్రజాప్రతినిధులు లేరు... కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే గొప్ప! త్వరలో కార్యకర్తల కష్టాలు తీరబోతున్నాయి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా అందుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు గొలుసు కనిపిస్తే చాలు కొట్టేస్తాడు

**- ఈ వరంగల్ చైన్ స్నాచర్ రూటే సెపరేటు**

**జల్సాలకు అలవాటుపడి గొలుసు దొంగతనాలు**

**- వరంగల్ కమిషనరేట్ పరిధిలోనే 10కి పైగా చైన్ స్నాచింగ్‌లు**

**- నిందితుడిని పట్టుకున్న పోలీసులు**

**- 237 గ్రాముల బంగారం, మూడు బైక్‌లు స్వాధీనం**




**తెలంగాణసేన :** రోడ్లపై ఒంటరిగా తిరిగే మహిళలే అతని లక్ష్యం. ద్విచక్రవాహనంపై వారిని అనుసరిస్తాడు. సరైన సమయం చూసుకుని అతివల మెడల్లోంచి బంగారు గొలుసులను చాకచక్యంగా కొట్టేస్తాడు. బాధితులు తేరుకుని అరిచేలోగా మాయమైపోతాడు. అతడే వరంగల్?కు చెందిన గొలుసు దొంగ హరీశ్?. ఇప్పటివరకు వరంగల్? కమిషనరేట్? పరిధిలోనే 10కి పైగా చైన్? స్నాచింగ్?లకు పాల్పడ్డాడు. ఇప్పుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి 237 గ్రాముల బంగారం, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గతంలో జైలుకెళ్లొచ్చిన ఈ ప్రబుద్ధుడు మాత్రం తన తీరును మార్చుకోకుండా చైన్? స్నాచింగ్?లకు పాల్పడ్డాడు.

జల్సాలకు బాగా అలవాటు పడి : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హనుమకొండ పట్టణంలోని రెడ్డి కాలనీలో హరీశ్? నివాసం ఉంటున్నాడు. డిగ్రీ వరకు చదివిన అతడు హైదరాబాద్?లో ఓ సిమెంట్? కంపెనీలో పని చేస్తుండేవాడు. తోటి ఉద్యోగి ఇంట్లో బంగారు గొలుసును అపహరించి గతంలోనే జైలుకు వెళ్లివచ్చాడు. బెయిల్?పై బయటకు వచ్చిన అతడి తీరు మాత్రం మారలేదు. జల్సాలకు బాగా అలవాటు పడిన అతడు సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్స్? చేయడం మొదలుపెట్టాడు.

**రోడ్లపై తిరిగే ఒంటరి మహిళలే అతడి టార్గెట్** - ఇప్పటివరకూ 10కి పైనే చైన్ స్నాచింగ్‌లు

**ఒంటరిగా వచ్చే మహిళలే లక్ష్యం :** ఎక్కడైనా ద్విచక్రవాహనం దొంగతనం చేయడం, దాని సహాయంతో గొలుసు దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నాడు. ఒంటరిగా బయటకు వచ్చే మహిళలనే లక్ష్యంగా చేసుకుంటూ పుస్తెలతాడు, బంగారు గొలుసు, ఇతర ఆభరణాలు వంటివి కొట్టేస్తుండేవాడు. చూస్తుండగానే మహిళల కళ్లుగప్పి వారి మెడల్లోని గొలుసులను కొట్టేసేవాడు. ప్రత్యేక బృందాలతో దర్యాప్తు : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు హరీశ్? 10కి పైగా గొలుసు దొంగతనాలు చేశాడు. కేయూ, రాయపర్తి, సుబేదారి, కాజీపేట, హసన్ పర్తి, కమలాపూర్, కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్లలో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతికతను ఉపయోగించి నిందితుడిని పట్టుకున్నారు. నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయాలి : చైన్ స్నాచింగ్ జరిగినప్పుడు షాక్?లో ఉంటున్న బాధితులు ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. దీంతో చైన్? స్నాచర్‌ని పట్టుకోవడంలో జాప్యం జరుగుతోంది. అందుకే నేరం జరిగిన వెంటనే డయల్ 100కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని నగర పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచిస్తున్నారు. మహిళలు బయటకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. చుట్టుపక్కల వారిని కూడా ఓ కంట గమనిస్తూ ఉండాలన్నారు. వేడుకలు, ప్రయాణాల్లోనూ విలువైన అభరణాలు ధరించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు.

# డల్లాస్‌లో దుండగుడి కాల్పులు - హైదరాబాద్ విద్యార్థి మృతి

**అమెరికాలో దుండగుడి కాల్పుల్లో ఎల్బీనగర్‌కు చెందిన విద్యార్థి మృతి**

**- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

**- వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా తక్షణమే చొరవ తీసుకోవాలన్న హరీశ్ రావు**



**తెలంగాణసేన : :** అమెరికాలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థి మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023 సంవత్సరంలో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. పెట్రోల్‌బంకులో చంద్రశేఖర్ పని చేస్తున్నాడు. ఇవాళ తెల్లవారు జామున డల్లాస్?లో ఓ దుండగుడు పెట్రోల్ పోసుకునేందుకు వచ్చి చంద్రశేఖర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో చంద్రశేఖర్ మృతి చెందాడు. ఎంతో భవిష్యత్తు ఉన్న కుమారుడి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి : అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఎల్బీనగర్ విద్యార్థి పోలె చంద్రశేఖర్ మరణించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డల్లాస్‌లో చంద్రశేఖర్ మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. చంద్రశేఖర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భౌతిక కాయాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న హరీశ్‌రావు**

వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా తక్షణమే చొరవ తీసుకోవాలన్న హరీశ్ రావు : ఎల్బీనగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ బీడీఎస్ పూర్తిచేసి పై చదువుల కోసం అమెరికాలోని డల్లాస్ వెళ్లి చదువుకుంటున్న సమయంలో ఈరోజు తెల్లవారుజామున దుండగులు జరిపిన కాల్పుల్లో దుర్మరణం పాలవడం అత్యంత విషాదకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు ఈ సందర్భంగా హరీశ్ రావు వనస్థలిపురంలోని టీచర్స్ కాలనీలో ఉన్న చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సునీత జగన్మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఉన్నత స్థాయిలో ఉంటాడనుకున్న కొడుకు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న అవేదన చూస్తే గుండె తరుక్కుపోతున్నదని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రశేఖర్ పార్థీవదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని బీఆర్ఎస్ తరఫున ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు.. హెచ్చరించిన ఐఎండీ



**తెలంగాణసేన : :** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.

ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భద్రపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# బిజెపి చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం...



**చందుర్తి, అక్టోబర్ 4 (తెలంగాణ సేన) :** చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ గారి ఆధ్వర్యంలో స్థానిక ఎలక్షన్ ఎంపీటీసీ జడ్పిటిసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, నరేంద్రమోడీ కేంద్రం ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ప్రజలలో తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మండల ఇంచార్జ్, రేగుల మల్లికార్జున్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం పెరిక గంగరాజు, జిల్లా కౌన్సిల్ నెంబర్ పోచట్టి రాకేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరం..

**మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబానికి మనోధైర్యం నింపిన చల్మెడ**



**వేములవాడ,అక్టోబర్ 4 (తెలంగాణ సేన) :** వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి వార్డుకు చెందిన మాజీ గ్రామ అధ్యక్షులు%డ% బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త వేములవాడ (కమ్మరి) శ్రీనివాస్(47) నిన్నటి రోజున గుండెపోటుతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి శనివారం నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం నింపిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, జోగిని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి సీతక్క పర్యటన



**గంగారం తెలంగాణ సేన** :మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో నేడు మంత్రి సీతక్క పర్యటన ఫల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం తధానంతరం రానున్న స్థానిక ఎన్నికలలో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించబడును క్రమశిక్షణ, ఐక్యత, విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడును ఇట్టి కార్యక్రమానికి గంగారం మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళ విభాగం నాయకురాలులు విద్యార్థి భాగం నాయకులు సోషల్ మీడియా విభాగం ప్రతి ఒక్కరిటి కార్యక్రమంలో పాల్గొన్నరని పిలుపునిచ్చిన గంగార మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు.

# కొండగట్టు అంజన్న దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన :** జగిత్యాల జిల్లా కొండగట్టు దేవస్థానం లో స్వామివారిని శనివారం రోజున ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దర్శనం చేసూకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర ప్రజలు సిరి సంపదలతో ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని కొండగట్టు ఆంజనేయస్వామి ని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో రమేష్ నాగరాజు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

**- కాంగ్రెస్ పార్టీ,ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తాం.**

**- స్థానిక పోరులో హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్థాం..**





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 04 :** స్థానిక సంస్థల ఎన్నికల ముందు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తుంది.జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశు రామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీటీసీ పుల్లూరి సదానందం ఆధ్వర్యంలో జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్,బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నాయని,స్థానికంగా హుజురాబాద్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రణవ్ తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చింతల రేవతి - సుదర్శన్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సీపీఎం పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ సతీమణి చింతల రేవతి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని, కోరుకుంటూ, కూతురు: నిఖిత కుమారుడు: మణికంఠ మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 05 -10 - 2025

## శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా తగ్గుతున్న వరద




పీలోని నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం జలాశయానికి వరద తగ్గుముఖం పడుతుంది. శ్రీశైలం : ఏపీలోని నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం జలాశయానిక వరద తగ్గుముఖం పడుతుంది. దీంతో జూరాల ప్రాజెక్టుల నుంచి వరద ఉధృతి తగ్గింది. చేరుతుంది. దీంతో ముందు జాగ్రత్తగా అధికారులు 10 గేట్లను10 అడుగుల ఎత్తి 2,76,160 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 3,51,433 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,46,944 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 5 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,469 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు . ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 884 అడుగుల వరకు నీరు ఉంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గాను 210.03 టీఎంసీల నీరు నిలువ ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

## అసెంబ్లీలో చిరంజీవిపై బాలకృష్ణ వ్యాఖ్యలు.. పరోక్షంగా స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు



అసెంబ్లీలో చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరోక్షంగా స్పందించారు. ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వివిధ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. అసెంబ్లీలో చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరోక్షంగా స్పందించారు. ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వివిధ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అసెంబ్లీలో తెలిసో తెలియకనో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారని అన్నారు. తమ జిల్లా పరిధిలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన బాధ్యత ఇంచార్జి మంత్రులపైనే ఉందని సూచించారు. ఎమ్మెల్యేలతో మంత్రులకు రాజకీయ సమన్వయం ఉండేలా చూసుకోవాలన్నారు.శాఖాపరంగా ఎలాంటి విమర్శలు వచ్చినా సరే ఆయా శాఖల మంత్రులు గట్టిగా స్పందించాలని చంద్రబాబు నాయుడు సూచించారు. చరిత్రలో తొలిసారిగా 93 శాతం రిజర్వాయర్లను నింపామని అన్నారు. విజన్ 2047కు పెట్టుకున్న 10 సిద్ధాంతాల్లో ఇదో కీలక పరిణామమని వ్యాఖ్యానించారు. చామ్ విధానంలో పట్టణాభివృద్ధికి చేపట్టిన నిర్మాణాలను ఇతర శాఖలు అందిపుచ్చుకోవాలని సూచించారు.పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిందని మంత్రులకు చంద్రబాబు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65 కోట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పశువుల హాస్టళ్ల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ తరహాలో అన్ని ప్రాంతాల్లోనూ ఈవెంట్లు నిర్వహించాలని సూచించారు. స్థానిక పండుగలను ప్రోత్సహించేలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఈవెంట్లను నిర్వహించాలన్నారు. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028కల్లా పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## విజయవాడలో యువతికి చేదు అనుభవం.. లాడ్జిలో స్నానం చేస్తుండగా రికార్డ్!



దసరా శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిలోని కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లిన భక్తులకు చేదు అనుభవం ఎదురైంది. లాడ్జిలో స్నానం చేస్తుండగా ఓ యువకుడు వీడియోలు తీశాడు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిలోని కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లిన భక్తులకు చేదు అనుభవం ఎదురైంది. లాడ్జిలో స్నానం చేస్తుండగా ఓ యువకుడు వీడియోలు తీశాడు. ఇది గమనించిన యువతి కేకలు వేయడంతో సదరు వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు.వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ కుటుంబం ఇటీవల కనకదుర్గమ్మ దర్శనానికి విజయవాడకు వెళ్లింది. గత నెల 26న విజయవాడ గవర్నర్‌పేటలోని ఓ హోటల్(లాడ్జి)లో బస చేసింది. ఆ సమయంలో వారికి హోటల్‌లో 303 నెంబర్ గదిని కేటాయించారు. ఆ గదిలోని బాత్‌రూంలో యువతి స్నానం చేస్తుండగా 304 గది వెంటిలేటర్ నుంచి ఓ యువకుడు వీడియో చిత్రీకరించాడు. అయితే ఇది గమనించి సదరు యువతి గట్టిగా కేకలు వేసింది. దీంతో అప్రమత్తమైన కుటుంబసభ్యులు సదరు యువకుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా అక్కడి నుంచి పరారయ్యాడు.దీనిపై బాధితులు ఈ నెల 29వ తేదీన గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు యువకులపై కేసు నమోదు చేశారు.

## లాంగ్ కోవిడ్... ప్రతి ముగ్గురిలో ఒకరికి అరుదైన గుండె జబ్బు

లాంగ్ కోవిడ్‌తో బాధపడుతున్న వారిలో, ముఖ్యంగా మధ్యవయస్కులైన మహిళల్లో ఒక అసాధారణ గుండె సంబంధిత రుగ్మత ఎక్కువగా కనిపిస్తోందని స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. 'పోస్చురల్ ఆర్థోస్టాటిక్ టాకీకార్డియా సిండ్రోమ్' (పాట్స్) అనే ఈ సమస్య లాంగ్ కోవిడ్ రోగులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు వెల్లడైంది.'పాట్స్' అనేది పడుకున్న స్థితి నుంచి నిలబడినప్పుడు గుండె వేగం అసాధారణంగా పెరిగే ఒక రకమైన ఆరోగ్య సమస్య. ఈ రుగ్మతతో బాధపడేవారికి నిలబడటం కూడా చాలా కష్టంగా ఉంటుంది. తీవ్రమైన అలసట, ఏకాగ్రత లోపించడం వంటి లక్షణాలు వీరిలో కనిపిస్తాయి. ఇవి లాంగ్ కోవిడ్ లక్షణాలను పోలి ఉండటం గమనార్హం.ఈ అంశంపై లోతుగా అధ్యయనం చేసేందుకు పరిశోధకులు, కోవిడ్ కారణంగా ఆసుపత్రిలో చేరని 467 మంది లాంగ్ కోవిడ్ బాధితులపై పరిశోధనలు చేశారు. వీరిలో 91 శాతం మంది గతంలో ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్న మధ్యవయస్కులైన మహిళలే. అధ్యయనం ముగిసేసరికి, వీరిలో దాదాపు 31 శాతం మందికి 'పాట్స్' ఉన్నట్లు నిర్ధారణ అయింది. మరో 27 శాతం మందిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించినా, పూర్తిస్థాయిలో నిర్ధారణ కాలేదు.ఈ పరిశోధన ఫలితాలపై కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన మికాయిల్ బ్యోర్న్‌సన్ మాట్లాడుతూ, "లాంగ్ కోవిడ్ రోగులలో 'పాట్స్' అనేది చాలా సాధారణ సమస్య అని మేం ఇప్పుడు కచ్చితంగా చెప్పగలం. ఈ సమాచారం వైద్యులకు, రోగులకు ఎంతో విలువైనది" అని తెలిపారు.అదే సంస్థకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ జూడిత్ బ్రచ్‌ఫెల్డ్ మాట్లాడుతూ, "పాట్స్‌ను తక్కువ ఖర్చుతో కూడిన సులభమైన పరీక్షల ద్వారా అన్ని స్థాయిల ఆరోగ్య కేంద్రాల్లో గుర్తించవచ్చు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి, లక్షణాలను తగ్గించి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయి" అని వివరించారు. లాంగ్ కోవిడ్ బారినపడి, నిలబడినప్పుడు గుండె వేగం పెరగడం, తలతిరగడం, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే 'పాట్స్' పరీక్ష చేయించుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు.

# చిత్తూరు గ్యాంగ్ రేప్ నిందితులకు బేడీలు వేసి.. రోడ్డుపై ఊరేగిస్తూ కోర్టుకు




చిత్తూరు జిల్లా మూరకంబట్టులో ప్రియుడి ముందే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు నిందితులు కిశోర్, మహేశ్, హేమంత్‌ను శుక్రవారం నాడు పోలీసులు కోర్టు ఎదుట హాజరుపరిచారు. చిత్తూరు జిల్లా మూరకంబట్టులో ప్రియుడి ముందే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు నిందితులు కిశోర్, మహేశ్, హేమంత్‌ను శుక్రవారం నాడు పోలీసులు కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా నిందితులకు బేడీలు వేసి పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు వరకు దాదాపు కిలోమీటర్ మేర నడిపించి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ప్రజలు వారికి శాపనార్థాలు పెడుతూ, తిట్టారు. కాగా, నిందితులపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, రాబరీ, పోలీసులు కేసులు నమోదు . చిత్తూరుజిల్లామూరకంబట్టు సమీపంలోని నగరవనంలో ప్రేమికులు, సామాన్యప్రజలు సేద తీరుతుంటారు. ఇలా గత నెల 25న ఓ ప్రేమికుల జంట సరదాగా మాట్లాడుకునేందుకు నగరవనం వచ్చారు. అయితే వీరిని టీడీపీ కార్యకర్తలైన ముగ్గురు యువకులు హేమంత్, మహేశ్, కిశోర్ టార్గెట్ చేశారు. ఆ ప్రేమ జంట వద్దకు వెళ్లిన యువకులు తమను ఫారెస్ట్ సిబ్బందిగా పరిచయం చేసుకున్నారు. ఆ ప్రేమ జంట సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు తీసి వాళ్ల తల్లిదండ్రులకు పంపిస్తామని బెదిరించారు.ఆ ముగ్గురులో ఒకరు ప్రేమజంటలోని అబ్బాయిని "మా మేడమ్ మిమ్మల్ని పిలుచుకురమ్మన్నారని" దూరంగా పిలుచుకొని వెళ్లగా మరో ఇద్దరు ఆ మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టారు. ఆ అమ్మాయి కేకలు వేయగా ఒకడు నోరు నొక్కి పట్టుకోగా , మరొకడు అత్యాచారం చేశాడు. ఇలా ముగ్గురు మార్చి మార్చి ఆ బాలికను రేప్ చేశారు. అక్కడి నుంచి వెళ్లే సమయంలో బాలుడి మెడలోని గోల్డ్ చైన్ను లాక్కెళ్లిపోయారు. ఈ విషయాన్ని ప్రేమజంట తమ కుటుంబసభ్యులకు చెప్పారు. దీంతో బాలిక స్వగ్రామం బండపల్లి వారికి తెలిసి నగరవనం దగ్గర కాపుకాశారు. నిన్న మధ్యాహ్నం ఆ కామాంధులను గుర్తించి ఆ ముగ్గురికి దేహశుద్ధి చేయగా ఒకడు తప్పించుకొని పారిపోయాడు. మిగిలిన ఇద్దరిని చిత్తూరు తాలూకా పోలీసులకు అప్పగించారు. కాగా మిగిలిన నిందితుడిని కూడా నిన్న గుడిపాల రోడ్డులో అరెస్టు చేశారు. కాగా, నిందితుప్రి ప్రేమికులు కనిపిస్తే వారిని వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించేవారని పోలీసులు తెలిపారు. ప్రేమికుల నుంచి డబ్బు, నగదు తీసుకుని వేధించేవారని.. అమ్మాయిలను శారీరకంగా కూడా అనుభవించేవారని పేర్కొన్నారు.కానీ.. నిందితులు టీడీపీకి చెందిన వారే కావడంతో రాజీ కోసం టీడీపీ కార్పొరేటర్ నవీన్ కుమార్ రంగంలోకి దిగి బెదిరింపులకి దిగాడు. దాంతో బాలిక తల్లిదండ్రులు కేసు పెట్టేందుకు వెనకడుగు వేశారు. ఈ సాకుతో పోలీసులు చేతులు దులుపుకునేందుకు యత్నించారు. అయితే ఈ విషయం సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో బాధితురాలి ఇంటికెళ్లిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం ఆమెను చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోని వన్ స్టాప్ సెంటర్ తరలించారు. బాధితురాలు మైనర్ కావడంతో గ్యాంగ్ రేప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు పోక్సో కేసు పెట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ తెలిపారు. ఈ కేసుకు రాజకీయ రంగులు పులమొద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయవద్దని కోరారు

# వెండితెర వెనుక షాడో మినిస్టర్.. ముఖ్యనేత, సినీపెద్దలకు మధ్య వారధి ఆయనే



సినీ పరిశ్రమలోకి ఓ షాడో మంత్రి ప్రవేశించారా? అసలు మంత్రిని పక్కకు నెట్టి ఆయనే అన్నీ చక్కదిద్దుతున్నారా? షాడో మంత్రి కన్ను గీటితేనే టికెట్ ధరలకు రెక్కలు వస్తున్నాయా? షోడో నీడలోనే సినీ ఇండస్ట్రీ నిర్ణయాలు జరుగుతున్నాయా? ఆయన గ్రీన్‌కార్డు చూపితేనే సినిమా వాళ్లకు ముఖ్యనేత దర్శనమా? టికెట్ల ధరలను పెంచొద్దన్న సర్కారు సంకల్పాన్ని షాడోనే షేడ్ చేశారా? బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపులో కీలకపాత్రఓ నిర్మాతతో కలిసి సినీ ఇండస్ట్రీపై ఆధిపత్యం!ఓజీ సినిమా ధరల పెంపులోనూ విచిత్ర కథలుసినీ పరిశ్రమలోకి ఓ షాడో మంత్రి ప్రవేశించారా? అసలు మంత్రిని పక్కకు నెట్టి ఆయనే అన్నీ చక్కదిద్దుతున్నారా? షాడో మంత్రి కన్ను గీటితేనే టికెట్ ధరలకు రెక్కలు వస్తున్నాయా? షోడో నీడలోనే సినీ ఇండస్ట్రీ నిర్ణయాలు జరుగుతున్నాయా? ఆయన గ్రీన్‌కార్డు చూపితేనే సినిమా వాళ్లకు ముఖ్యనేత దర్శనమా? టికెట్ల ధరలను పెంచొద్దన్న సర్కారు సంకల్పాన్ని షాడోనే షేడ్ చేశారా? ఆయన కనుసన్నల్లోనే బ్లాక్ టికెట్ల దందాకు తెరలేసిందా? అసలు మంత్రి కంటే షాడో మంత్రికే ముఖ్యనేత ఎక్కువ పవర్స్ ఇచ్చారా? ఈ ప్రశ్నలన్నింటికీ సినిమా ఇండస్ట్రీ వర్గాల నుంచి అవును అనే సమాధానమే వస్తున్నది. సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన ప్రతి నిర్ణయంలోనూ కచ్చితంగా ఆయన అనుమతి ఉండాల్సిందేనట. ఇండస్ట్రీలో పేరుమోసిన సినీ పెద్దలకు కూడా ఆయన అనుమతిస్తేనే ముఖ్యనేత దర్శనం దొరుకుతుందని అటు సినీవర్గాలు, ఇటు సీఎంవో వర్గాలు బహిరంగంగానే చెప్పుకుంటున్నాయి. సినిమాటోగ్రఫీ శాఖకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉన్నారు. ఆ శాఖకు సంబంధించిన ఏ నిర్ణయాలైనా ఆయనే తీసుకొని, సీఎం అనుమతితో అమలు చేయాల్సి ఉంటుంది. కానీ సినీ పరిశ్రమ అభివృద్ధి, నియంత్రణలో ఆయన ప్రమేయం లేకుండానే పనులు జరిగిపోతున్నాయని, పైగా మంత్రి తీసుకున్న నిర్ణయాల్లో ఒక్కటి కూడా అమలు కావడంలేదని సినీ ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతున్నది. మంత్రిని పక్కకు నెట్టి ముఖ్యనేత ఆశీస్సులతో తెరమీదకు వచ్చిన షాడో మినిస్టరే అన్ని పనులు చక్కదిద్దుతున్నారని సినీవర్గాలు చెప్తున్నాయి. పుష్ప-2 చిత్రం తొక్కిసలాట సమయంలో నటుడు అల్లు అర్జున్‌తో వివాదం ఏర్పడినప్పటి నుంచి షాడో మినిస్టర్ మొత్తం సినీ ఇండస్ట్రీని తన చేతుల్లోకి తీసుకున్నట్టు తెలుస్తున్నది. సినిమా రంగంలో ప్రముఖులు అని గుర్తింపు పొందిన వారినందరినీషాడోమంత్రి వెంట బెట్టుకొనిముఖ్యనేతనునేరుగా కల్పిస్తున్నట్టుతెలిసింది.ఇంతకాలం సైలెంట్ గానే అన్నీ గమనించిన ఆ శాఖ మంత్రి ఇటీవల మీడియా ముందు తనఆవేదనవ్యక్తంచేసినట్టు సమాచారంషాడో మంత్రి ఉత్తర్వులు!పుష్ప-2 చిత్రం ప్రదర్శిస్తున్న సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి, ఒక మహిళ మరణించడం, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో ఇకపై బెనిఫిట్ షోల టికెట్ ధరలు పెంచేందుకు అనుమతించేది లేదని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కానీ కొద్దిరోజులకే నాలుక మడతేసి ప్రభుత్వం పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల ధర పెంచుకొనేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వెనుక షాడో మినిస్టర్, ప్రముఖ నిర్మాత ఉన్నట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. ఆయా సినిమా హీరోలను, ప్రముఖ నిర్మాతను ఆ షాడో మంత్రి ముఖ్యనేతతో కలిపినట్టు, గంపగుత్తగా ఒక రేటు మాట్లాడిన తరువాతే సినిమా టికెట్ ధరల పెంచుకొనేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు వెలువడినట్టు ప్రచారం ఉన్నది. తాజాగా ఆంధ్ర డిప్యూటీ సీఎం నటించిన ఓజీ సినిమాకు టికెట్ ధర భారీ మొత్తంలో పెంచుకొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల వెనుక షాడో మినిస్టర్, ప్రముఖ నిర్మాత మంత్రాంగమే ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలను బలపరిచినట్టుగానే సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. తనకు తెలియకుండానే ఓజీ సినిమా టికెట్ల ధరలు పెంచినట్టు ఆయన వెల్లడించారు. తన శాఖకు సంబంధించి హోం శాఖ స్పెషల్ కార్యదర్శి ఉత్తర్వులు ఇవ్వటాన్ని ఆయన తప్పుపట్టారు. షాడో మంత్రి ముఖ్యనేతను ఒప్పించి, మెప్పించి టికెట్ల ధరలు పెంచించినట్టు సినీవర్గాలు చెప్తున్నాయి. ఓజీ సినిమాకు ప్రీమియర్ మల్టీప్లెక్స్‌లో ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయిస్తే లాభాలు రావని పసిగట్టిన వారిద్దరు.. సింగిల్ స్క్రీన్‌పై బ్లాక్ టికెట్ల దందాకు తెరలేపారన్న ప్రచారం జరుగుతుంది. కేవలం నాలుగు థియేటర్లకు అనుమతులు ఇచ్చి ఆన్‌లైన్‌లో ఒకో టికెట్‌ను రూ.3000 నుంచి రూ.4000 చొప్పున బ్లాక్‌లో అమ్ముతున్నారని ప్రచారం జరిగింది.కార్మికుల చర్చల్లోనూ షాడో మంత్రి పెత్తనమే..గత నెలలో వేతనాల పెంపును డిమాండ్ చేస్తూ సినీ కార్మికులు షూటింగ్‌లను బహిష్కరించి ఆందోళనకు దిగారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి కల్పించుకొని కార్మికుల డిమాండ్లపై సినీ నిర్మాతలతో చర్చలు జరపాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదేశించినట్టు సమాచారం. నిర్మాతలకు ఆచరణ సాధ్యంకాని కొన్ని ప్రాతిపాదనల లిస్టును మంత్రి చేతిలో పెట్టి చర్చలు సఫలం చేయమని పంపినట్టు ప్రచారం జరుగుతున్నది. కానీ కోమటిరెడ్డి ప్రతిపాదనలను నిర్మాతలు అంగీకరించలేదట, పైగా అవి ఆచరణ సాధ్యంకాని ప్రతిపాదనలు అని నిర్మాతలు ముఖం మీదనే చెప్పేశారట. ఆ వెంటనే షాడో మినిస్టర్ రంగప్రవేశం చేసి ప్రముఖ తెలంగాణ నిర్మాత ఆధ్వర్యంలో ఇతర నిర్మాతలను సీఎం వద్దకు పిలిచి సమావేశం ఏర్పాటు చేశారని సమాచారం. ఈ సమావేశానికి ఆ శాఖ మంత్రికి కనీస ఆహ్వానం కూడా లేదని తెలిసింది. అటు ప్రభుత్వం, అటు నిర్మాతల తరఫున షాడో మినిస్టరే మాట్లాడినట్టు చెప్పుకుంటున్నారు. అంతా అయ్యాక లేబర్ కమిషనర్ వద్ద లాంఛన మంత్రాంగం చేసి కార్మికుల నిరసన విరమింప జేసినట్టు చెప్తున్నారు

# సారా కిక్కు 697 కోట్లు.. పేరుకే గాంధీ జయంతి.. బెల్టు షాపుల్లో ఫుల్‌జోష్




దసరా పండుగనాడు రాష్ట్రంలో మద్యం దుకాణాలు మూసినవి మూసినట్టే ఉన్నాయి కానీ అమ్మకాలు మాత్రం రికార్డు నెలకొల్పాయి. ఈసారి దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో రాష్ట్రం ప్రభుత్వం మద్యంపై ఒక్కరోజు నిషేధం అమలు చేసింది. పండుగకు రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలునిరుటితో పోలిస్తే 60% అదనంగా విక్రయాలుమద్యం విక్రయాల కోసమే ఎన్నికల ప్రకటన! దసరా పండుగనాడు రాష్ట్రంలో మద్యం దుకాణాలు మూసినవి మూసినట్టే ఉన్నాయి కానీ అమ్మకాలు మాత్రం రికార్డు నెలకొల్పాయి. ఈసారి దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో రాష్ట్రం ప్రభుత్వం మద్యంపై ఒక్కరోజు నిషేధం అమలు చేసింది. అయినా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా మద్యం ఏరులై పారింది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో దసరా పండుగ ధూంధాంగా జరిగింది. ఆశావహులు డబ్బులు బయటికి తీసి, జోర్దార్‌గా మద్యం దావత్‌లు ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు అందిన ఎక్సైజ్ నివేదికల ప్రకారం సద్దుల బతుకమ్మ, దసరా ముందు రోజు, దసరాకు కలిపి రూ.697 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.సెప్టెంబర్ 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్టు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. ఇవి అధికారిక లెక్కలు కాగా.. పాత స్టాక్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటే కేవలం రెండు రోజుల వ్యవధిలో రూ.730 కోట్ల వరకు మద్యం విక్రయాలు జరిగి ఉంటాయని అంచనా వేస్తున్నారు. గత ఏడాది దసరా సందర్భంగా మొత్తం 10 రోజుల్లో రూ.1,100 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్టు ఎక్సైజ్‌శాఖ అప్పట్లో వెల్లడించింది. అంటే రోజుకు సగటున రూ.110 కోట్ల చొప్పున మద్యం తాగేశారు. ఈ దసరాకు రోజుకు రూ.243 కోట్ల చొప్పున లిక్కర్ విక్రయాలు జరిగినట్టు రికార్డులు చెప్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ దసరా ముందు రెండు రోజులు మద్యం విక్రయాలు 60 శాతం పెరిగినట్టు, ఎక్సైజ్ చరిత్రలోనే ఇది అరుదైన రికార్డు అని అధికారులు పేర్కొన్నారు.70 శాతం బెల్టు మద్యమేరాష్ట్రవ్యాప్తంగా దుకాణాల సామర్థ్యానికి మించి మద్యం విక్రయాలు జరుగుతున్నట్టు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలోని 2,260 మద్యం దుకాణాలు, 1,171 బార్ అండ్ రెస్టారెంట్లు రోజూ 12 గంటలు తెరిచి ఉంటాయి. రిటైర్డ్ ఎక్సైజ్ అధికారులు, మద్యం దుకాణదారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఓ మద్యం దుకాణం క్షణం తీరిక లేకుండా నిర్విరామంగా మద్యం సీసాలు అమ్మితే.. సగటున ప్రతి రెండు నిమిషాలకు ఒక హాఫ్ బాటిల్ చొప్పున రోజుకు 30 పెట్టెల (ఒక పెట్టె =12 ఫుల్ బాటిల్స్, లేదా 48 క్వార్టర్లు, 24 ఆఫ్ బాటిల్స్) మద్యం అమ్మగలరు. ఈ లెక్కన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాల ద్వారా రోజుకు 33,900 పెట్టెలు అమ్ముతారు. ఈ విక్రయాలలో 45 శాతం బీరు, 55 శాతం లిక్కర్ పెట్టెలు ఉంటాయని అంచనా.రెస్టారెంట్లలో సగటున ప్రతి 10 నిమిషాలకు ఒక ఫుల్ బాటిల్, లేదా ఒక బీర్ బాటిల్ చొప్పున అమ్ముడుపోతుందని అంచనా. ఈ లెక్కన రోజుకు 7026 పెట్టెల మద్యం విక్రయం జరుగుతుందని అంచనా. ఏ4 దుకాణాలు, బార్ల విక్రయాలు మొత్తం కలిపినా.. రోజుకు 50 వేల పెట్టెలకు లోపే మద్యం విక్రయాలు జరుగాలి. కానీ రాష్ట్రవ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారమే రోజుకు సగటున లక్ష పెట్టెల బీరు, 1.10 లక్షల పెట్టెల లిక్కర్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇదెలా సాధ్యం అంటే.. రాష్ట్రవ్యాప్తంగా అనధికారికంగా సాగుతున్న 1.25 లక్షల బెల్టు దుకాణాల ద్వారానే 70 శాతం మద్యం విక్రయాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.మద్యం విక్రయాల కోసమే ఎన్నికల ప్రకటనమద్యం విక్రయాలను పెంచడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పండుగకు ఐదు రోజుల ముందు స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని ప్రచారం జరుగుతున్నది. ఈ సారి అక్టోబర్ 2న దసరాతోపాటు గాంధీ జయంతి కూడా ఉండటంతో మద్య నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వం ముందే ప్రకటించింది. దీంతో అటు మందుబాబులు, ఇటు మద్యం వ్యాపారులు జాగ్రత్తపడ్డారు. వీరికి తోడు స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు తమ మద్దతుదారులకు, పార్టీ శ్రేణులకు తప్పనిసరిగా దసరా పండుగ దావత్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవన్నీ ముందుగానే అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ భారీ గా మద్యం నిల్వలను సిద్ధం చేసింది. ఆర్డర్లు కూడా ఊహించిన దాని కన్నా ఎక్కువగానే వచ్చాయి. యువత ప్రత్యేక బ్యాచ్‌గా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేసే ఔత్సాహిక అభ్యర్థుల మీద మందుకోసం ఒత్తిడి తె చ్చినట్టు సమాచారం. మరోవైపు ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకోవటానికి ఇంటికో క్వార్టర్ చొప్పున పంపిణీ చేసినట్టు సమాచారం.ఆన్‌లైన్‌లో మద్యం టెండర్ల దరఖాస్తులు.. 34 జిల్లాల గెజిట్స్ విడుదల: కమిషనర్ హరికిరణ్ మద్యం టెండర్లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడాన్ని సులభతరం చేసినట్టు ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరి హరికిరణ్ శుక్రవారం తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ మద్యం షాపుల కోసం ఆహ్వానించిన దరఖాస్తు ఫారాలతోపాటు రిజర్వేషన్లు, గైడ్‌లైన్స్ వివరాలను అనే వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు వెల్లడించారు. మద్యం షాపుల రిజర్వేషన్లు, దరఖాస్తు ఫారం, దరఖాస్తు అందజేసినట్టు రశీదు, డ్రాలో పాల్గొనడానికి ఎంట్రీ ఫారం కూడా ఆన్‌లైన్‌లోనే పొందుపరిచినట్టు తెలిపారు. ఈ మేరకు తెలంగాణలోని 34 జిల్లాలకు సంబంధించిన ఎక్సైజ్ గెజిట్‌ను విడుదల చేశామని అన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 05 -10 - 2025

## పేరులో పాకిస్తాన్ రుచిలో హిందూస్తాన్ కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. కరాచీ హల్వాకు భారతదేశంతో ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకుందాం. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా.

ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు.

### కరాచీ హల్వా అంటే ఏమిటి?

కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు.

**దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ ను ఒక్కసారైనా చూడాల్సిందే**

భారతదేశంతో కరాచీ హల్వాకు ఎటువంటి సంబంధం అంటే కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం.

### కరాచీ హల్వా గురించి ఆసక్తికరమైన విషయాలు

పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు. కరాచీ హల్వా ఆకృతి: కరాచీ హల్వా ఇతర హల్వాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఈ హల్వా ఆకృతి జెల్లీ లాంటిది. పారదర్శకంగా ఉంటుంది. అదే సమయంలో దీనిని చదరపు ఆకారంలో కట్ చేస్తారు.

## పరీక్షల్లో ఎప్పుడూ అమ్మాయిలే టాపర్స్‌గా ఎందుకు ఉంటారో తెలుసా? అసలు సీక్రెట్ ఇదే





ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పరీక్ష.. ఈ పేరు వినగానే విద్యార్థులకు ఆకలి, నిద్ర వెంటనే దూరమైపోతాయి. %ూూజ,్రఖజ% పరీక్షలు రాసిన చాలా మంది విద్యార్థుల అనుభవం ఇలాగే ఉంటుంది. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాలికలు అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన బాలుర శాతం కంటే బాలికల శాతం అధికంగా ఉంది.నిజానికి, ఈ ఒక్క ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మాయిలు మంచి ఫలితాలతో అబ్బాయిలను అధిగమించడం గమనార్హం. దీనిని బట్టి చూస్తుంటే.. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ ప్రిపేర్ అయి మెరుగైన మార్కులు సాధించడంలో విజయం సాధిస్తున్నారనేది కాదనలేని సత్యం. ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అమ్మాయిలు అబ్బాయిల కంటే బాగా చదువుతారు. వారు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు.

ముఖ్యంగా పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్దీ వారి పూర్తి దృష్టి చదువుపైనే ఉంటుంది. అమ్మాయిలు తక్కువ మార్కులు వస్తే లేదా ఫెయిల్ అయితే ఇతరులు తమ గురించి ఏమనుకుంటారో అని ఆందోళన చెందుతారు. బాగా చదువుకుని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందుకే అమ్మాయిలు ఎంత కష్టం వచ్చినా కష్టపడి చదివి, మంచి మార్కులు తెచ్చుకుని పరీక్షల్లో రాణిస్తారు. మరోవైపు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా భావిస్తారట. స్కోరు తక్కువగా ఉంటే, తమ తల్లిదండ్రులు కూడా అందరూ అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ కారణాలన్నింటి వల్ల చదువులో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందుంటున్నారు. దీనిని బట్టి చూస్తే అమ్మాయిల ఆలోచన ధోరణి కారణంగానే వారు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదం చేస్తుందని చెప్పవచ్చు.

## మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

### సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

### రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి



పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయవచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు. నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.

## రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే మీ ఆయుష్షు రెట్టింపు



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి.కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే ఆహారంలో విటమిన్లు సి, కె, పొటాషియం, డైటరీ ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను తీసుకోవడం చాలా అవసరం. రోజూ ఉదయం పూట గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే.. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. ఇది మలబద్ధకానికి కూడా మంచి నివారణ.

## వేసవి నుంచి ఉపశమనం కోసం దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. ఈ రోజు దక్షిణ భారతదేశంలోని 5 బడ్జెట్ ఫ్రెండ్లీ హిల్ స్టేషన్ల గురించి తెలుసుకుందాం వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం..

1 / 6

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

2 / 6

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %ూ% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %ూ% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

3 / 6

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

4 / 6

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

5 / 6

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

# పసిడి ధరలే ప్రామాణికం!




ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని ఇకపై బహుశా బంగారం ధరల్ని చూస్తే అర్థం కావచ్చని శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. కౌటిల్య ఎకనామిక్ కాంక్లేవ్ 2025లో పాల్గొన్న మల్హోత్రా మాట్లాడుతూ.. ఇంతకుముందు ముడి చమురు ధరలు ప్రపంచ అనిశ్చితికి సంకేతాలుగా ఉండేవని, ఇప్పుడు కొత్త ప్రామాణికంగా గోల్డ్ రేట్లు వచ్చాయన్నారు. ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని ఇకపై బహుశా బంగారం ధరల్ని చూస్తే అర్థం కావచ్చని శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. కౌటిల్య ఎకనామిక్ కాంక్లేవ్ 2025లో పాల్గొన్న మల్హోత్రా మాట్లాడుతూ.. ఇంతకుముందు ముడి చమురు ధరలుప్రపంచఅనిశ్చితికి సంకేతాలుగా ఉండేవని, ఇప్పుడు కొత్త ప్రామాణికంగాగోల్డ్‌రేట్లు వచ్చాయన్నారు. కాగా, ప్రస్తుతం పసిడి ధరలు ఆల్‌టైమ్‌హై స్థాయిలో కదలాడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో పుత్తడి విలువ క్రమేణా పెరుగుతూపోతున్నది. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) తులం ఏకంగా రూ.1.20 లక్షలనుదాటిపోయింది.ఈ నేపథ్యంలోమల్హోత్రా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. నిజానికి నేడు దాదాపు ప్రతీ దేశం ఆర్థికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఒకింత ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.వాణిజ్య విధానాలపై..ప్రస్తుత వాణిజ్య విధానాలు.. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల వృద్ధి అవకాశాలను దెబ్బతీసేలా ఉంటున్నాయని మల్హోత్రా అన్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకూ ఇవి ఇబ్బందికరమేనని హెచ్చరించారు. ప్రధాన దేశాల స్టాక్ మార్కెట్లు దిద్దుబాటుకు గురవుతున్నది గుర్తుచేశారు. బుధవారం ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లో వరుసగా రెండోసారీ కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచిన సంగతి విదితమే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, ఆ దేశంతో భారత వాణిజ్య ఒప్పందం అంశాలు వాటి ప్రభావం ఆధారంగా రాబోయే రోజుల్లో రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యవిధానం ఉంటుందని మల్హోత్రా నాడు విలేకరుల సమావేశంలో చెప్పారు. అయితే ద్రవ్యోల్బణం తగ్గితే వడ్డీరేట్ల కోతలకు వీలుంటుందనీ స్పష్టం చేశారు.భారత్ మూలాలు బలమైనవిభారత స్థూల ఆర్థిక మూలాలు చాలా బలంగా ఉన్నాయని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒడిదొడుకుల్లో ఉన్నా.. భారత్ స్థిరంగా ఉంటుందని ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా అన్నారు. తక్కువ ద్రవ్యోల్బణం, సరిపడా విదేశీ మారకద్రవ్య నిల్వలు, పరిమిత కరెంట్ ఖాతా లోటు, బ్యాంకుల్లో బలమైన బ్యాలెన్స్ షీట్లు, లాభదాయక కార్పొరేట్ వ్యవస్థ వంటివి భారత్‌కు కలిసొస్తున్నాయన్నారు. ప్రభుత్వ విధానాలు, పటిష్ఠమైన రెగ్యులేటరీ వ్యవస్థలూ ఇందుకు దోహదం చేస్తున్నట్టు వివరించారు.రికార్డ్ ర్యాలీకి బ్రేక్‌బంగారం, వెండి ధరలు శుక్రవారం స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో రికార్డ్ ర్యాలీకి బ్రేక్ పడింది. ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.500 దిగి రూ.1,20,600గా నమోదైంది. బుధవారం రూ.1,21,100తో ఆల్‌టైమ్ హైలో నిలిచినది తెలిసిందే. ఇక వెండి కిలో ధర కూడా రూ.500 పడిపోయి రూ.1,50,000గా ఉన్నది. మంగళవారం తొలిసారి రూ.1,50,500 మార్కును తాకినది విదితమే. గురువారం గాంధీ జయంతి, దసరా సందర్భంగా మార్కెట్లకు సెలవు. ఈ నేపథ్యంలో శుక్రవారం ట్రేడింగ్‌లో రేట్లు దిగిరాగా, అంతకుముందు 5 రోజులపాటు పసిడి విలువ పెరుగుతూపోవడం గమనార్హం. కాగా, హైదరాబాద్ విషయానికొస్తే.. 24 క్యారెట్ తులం రూ.650 తగ్గి రూ.1,18,040గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,08,200 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ తగ్గింది. ఔన్స్ 3,863.51 డాలర్లకు దిగొచ్చింది. మునుపు ఇది రికార్డు స్థాయిలో 3,897.20 డాలర్లుగా ఉన్నది. సిల్వర్ కూడా ఔన్స్ 47.34 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నది. ఇంతకుముందు 48.10 డాలర్లుగా ఉన్నది.

## బంగారం రుణాలకు యమ క్రేజ్





బంగారం తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నారు. పుత్తడి ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతుండటంతో సామాన్యుల నుంచి సంపన్న వర్గాల వరకు అందరూ బంగారాన్ని తాకట్టుపెట్టి భారీగా రుణాలు తీసుకుంటున్నారు. బంగారం తాకట్టుపై రుణాల మంజూరుపై మార్గదర్శకాలను రిజర్వు బ్యాంక్ కూడా వెసులుబాటు కల్పించడంతో వీటికి డిమాండ్ భారీగా పెరిగింది. గడిచిన ఏడాది 122 శాతం పెరిగి రూ.2.94 లక్షల కోట్లకు చేరిక బంగారం తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నారు. పుత్తడి ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతుండటంతో సామాన్యుల నుంచి సంపన్న వర్గాల వరకు అందరూ బంగారాన్ని తాకట్టుపెట్టి భారీగా రుణాలు తీసుకుంటున్నారు. బంగారం తాకట్టుపై రుణాల మంజూరుపై మార్గదర్శకాలను రిజర్వు బ్యాంక్ కూడా వెసులుబాటు కల్పించడంతో వీటికి డిమాండ్ భారీగా పెరిగింది.అలాగే ఇతర రుణాలతో పోలిస్తే వీటి రుణాలపై తక్కువ వడ్డీ ఉండటం కూడా మరో కారణం. లక్ష రూపాయల రుణాలపై బ్యాంకులు, ఆర్థిక సంస్థలు 8.35 శాతం వార్షిక వడ్డీతో రుణాలు మంజూరు చేస్తుండటం కూడా మరో కారణం. గడిచిన ఏడాదికాలంలో బంగారం రుణాలు 122 శాతం పెరిగి రూ.2.94 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పుడు, వ్యాపార నిమిత్తం, ఇతర వ్యక్తిగత అవసరాల దృష్ట్యా పసిడిని తాకట్టుపెట్టి రుణాలు తీసుకునేవారు అధికంగా ఉంటున్నారు

## హైదరాబాద్‌లో క్యాప్రీ గ్లోబల్ రీజినల్ ఆఫీస్



దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ క్యాప్రీ గ్లోబల్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెలంగాణలో తన విస్తరణ కార్యకలాపాలను వేగవంతం చేసింది. తన తొలి రీజినల్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ హెడ్ మునీష్ జైన్ మాట్లాడుతూ..దక్షిణాదికి తమ వ్యాపారాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో ఇక్కడ రీజినల్ ఆఫీస్‌ను తెరిచినట్టు, అలాగే కరీంనగర్, వరంగల్‌లో శాఖలను కూడా ప్రారంభించినట్టు చెప్పారు. దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ క్యాప్రీ గ్లోబల్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెలంగాణలో తన విస్తరణ కార్యకలాపాలను వేగవంతం చేసింది. తన తొలి రీజినల్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ హెడ్ మునీష్ జైన్ మాట్లాడుతూ..దక్షిణాదికి తమ వ్యాపారాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో ఇక్కడ రీజినల్ ఆఫీస్‌ను తెరిచినట్టు, అలాగే కరీంనగర్, వరంగల్‌లో శాఖలను కూడా ప్రారంభించినట్టు చెప్పారు.భవిష్యత్తులో మరో ఐదు శాఖలను తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించాలనుకుంటున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 28 లక్షల నూతన గృహాలకు డిమాండ్ ఉంటుందని అంచనావేసిన సంస్థ.. అందుకు తగ్గట్టుగానే తమ వ్యాపార విస్తరణ ప్రణాళికను వేగవంతం చేసినట్టు చెప్పారు. 2,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ రీజినల్ సెంటర్‌తో తెలంగాణ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందించడానికి వీలు పడనున్నదన్నారు

## మళ్లీ 81 వేలపైకి సెన్సెక్స్ దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి.



మెటల్, టెలికాం సూచీలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు కూడా సూచీల్లో జోష్ పెంచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. మెటల్, టెలికాం సూచీలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు కూడా సూచీల్లో జోష్ పెంచింది. 600 పాయింట్ల శ్రేణిలో కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 81 వేల పాయింట్ల పైకి చేరుకున్నది. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి 223.86 పాయింట్లు అందుకొని 81,207.17 వద్ద స్థిరపడింది.శుక్రవారం 2,710షేర్లు లాభాల్లో ముగియగా, 1,490 సూచీలు నష్టపోయాయి. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 57.95 పాయింట్లు అందుకొని 24,894.25 వద్ద స్థిరపడింది. మొత్తం మీద ఈవారంలో సెన్సెక్స్ 780.71పాయింట్లు,నిఫ్టీ239.55పాయింట్లచొప్పున అధికమయ్యాయి. మెటల్, కన్జ్యూమర్ డ్యూరబుల్ సూచీలు ఆకట్టుకోవడం, ఈ నెలలోనే అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంకూడాసూచీలకుకలిసొచ్చిందనిజియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.సూచీల్లో టాటా స్టీల్‌అత్యధికంగా 3.40 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతో పాటు పవర్ గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్,లార్సెన్ అండ్ టుబ్రో, భారత్ ఎలక్ట్రానిక్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, టెక్‌మహీంద్రా, మారుతి, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయాయి.రంగాలవారీగా మెటల్‌అత్యధికంగా1.85శాతం ఎగబాకింది.ఫారెక్స్ రిజర్వులు డౌన్‌గత కొన్నివారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు భారీగా తరిగిపోయాయి. సెప్టెంబర్ 26తో ముగిసినవారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 2.3 బిలియన్ డాలర్లు కరిగిపోయి 700.236 బిలియన్ డాలర్లకుపరిమితమయ్యాయి. అంతక్రితం వారంలోనూ రిజర్వులు తరిగిపోయాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ పడిపోవడం వల్లనే విదేశీ నిల్వలు తగ్గాయని రిజర్వుబ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది.గత వారంలో 4.393 బిలియన్ డాలర్లు తగ్గి 581.757 బిలియన్ డాలర్లకు పడిపోయాయని తెలిపింది. అలాగే గోల్డ్ రిజర్వులు కూడా 2.238 బిలియన్ డాలర్లు తగ్గి 95.017 బిలియన్ డాలర్లకు పడిపోగా, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 90 మిలియన్ డాలర్లు తగ్గి 18.789 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది.

## సిట్రాయిన్ సరికొత్త కారు సిట్రాయిన్ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం




చేసింది. 'న్యూ ఎయిర్‌క్రాస్ ఎక్స్' పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.8.29 లక్షలుగా నిర్ణయించింది. ప్లస్ మాడల్ రూ.9.77 లక్షల నుంచి రూ.11.37 లక్షల లోపు లభించనుండగా, మ్యాక్స్ మాడల్ రూ.12.34 లక్షల నుంచి రూ.13.49 లక్షల లోపు లభించనున్నది. సిట్రాయిన్ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 'న్యూ ఎయిర్‌క్రాస్ ఎక్స్' పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.8.29 లక్షలుగా నిర్ణయించింది. ప్లస్ మాడల్ రూ.9.77 లక్షల నుంచి రూ.11.37 లక్షల లోపు లభించనుండగా, మ్యాక్స్ మాడల్ రూ.12.34 లక్షల నుంచి రూ.13.49 లక్షల లోపు లభించనున్నది.స్మార్ట్, ప్రీమియం లుక్‌తో తీర్చిదిద్దిన ఈ మాడల్ లెదర్ సీట్లు, 10.25 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 7 ఇంచుల డిజిటల్ క్లస్టర్, భద్రత ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగం గా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, రియర్ పార్కింగ్ సెన్సార్‌తోపాటు మరో 40 భద్రత ఫీచర్లు, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, ఫాగ్ ల్యాంప్స్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీకి దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద, కంపెనీ వెబ్‌సైట్ ద్వారా ఈ మాడల్‌ను బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది

## సెప్టెంబర్‌లో 15 శాతం తగ్గిన ఆటో మొబైల్ సేల్స్.. పండుగల సీజన్‌పైనే భారం..!



సెప్టెంబర్‌లో రిటైల్ ఆటోమొబైల్ సేల్స్ దాదాపు 13శాతం పడిపోయాయి. పండుగ సీజన్‌కు ముందు నెలాఖరు నాటికి డిమాండ్ మొదలైంది. దాంతో ఆటో కంపెనీలకు ఊరట కలుగడంతో పాటు అక్టోబర్‌పై ఆశలను రేకెత్తించింది. సెప్టెంబర్‌లో రిటైల్ ఆటోమొబైల్ సేల్స్ దాదాపు 13శాతం పడిపోయాయి. పండుగ సీజన్‌కు ముందు నెలాఖరు నాటికి డిమాండ్ మొదలైంది. దాంతో ఆటోకంపెనీలకు ఊరట కలుగడంతో పాటుఅక్టోబర్‌పైఆశలనురేకెత్తి ంచింది. వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నాటికిమొత్తం1.51మిలియన్ వాహనాలునమోదయ్యాయి.గత సంవత్సరం ఇదే సమయంలో 1.74 మిలియన్ యూనిట్లతో పోలిస్తే ఇది 13.28శాతంతగ్గింది.ఈ గణాంకాలు రిజిస్ట్రేషన్స్‌మాత్రమేప్రతిబి ంబిస్తాయని.. పూర్తి డెలివరీల వివరాలు కొద్దిరోజుల తర్వాత మాత్రమే తెలుస్తుందని ఆటో పరిశ్రమ నిపుణులు తెలిపారు. సెప్టెంబర్ తొలి మూడువారాల్లో కొనుగోళ్లు మందగించాయి.పండుగ ఆఫర్లు, జీఎస్టీ రేట్లలో మార్పుల్లో స్పష్టత కోసం కొనుగోలుదారులు వాహనాలను కొనుగోలు చేయకుండా నిరీక్షించినట్లుగా పరిశ్రమ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో పితృపక్షాలు సైతం షాపింగ్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 22న నవరాత్రుల ప్రారంభం నుంచే మార్కెట్‌లో సందడి కనిపించిందని.. జీఎస్టీ సంస్కరణలతో ధరలు సైతం తగ్గడంతో షోరూమ్స్ సందడిగా కనిపించినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్యాసింజర్ కార్లు, ద్విచక్ర వాహనాల విభాగాల షోరూమ్‌ల్లో కస్టమర్ల రద్దీ, బుకింగ్‌లు, ఎక్వైరీలు పెరిగాయి. దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సెప్టెంబర్ 22 నుంచి 25 మధ్య కేవలం నాలుగు రోజుల్లో 75వేల వాహనాలను విక్రయించింది.మారుతి ఆగస్టు నెల మొత్తంలో సుమారు 1.35లక్షల యూనిట్లను విక్రయించింది. నెలాఖరు నాటికి డిమాండ్ ఎంత వేగంగా పెరిగిందో గణాంకాలు చెబుతున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో నవరాత్రి వేడుకలు ప్రారంభం కాగా.. పండుగల ప్రభావం సెప్టెంబర్‌లో కనిపించలేదు. ఈ సంవత్సరం సెప్టెంబర్ చివరి వారంలో డిమాండ్ కనిపించింది. ఇక రాబోయే నెలల్లో అమ్మకాలు జోరుగా సాగుతాయని ఆటోమొబైల్ ఇండస్ట్రీ భావిస్తున్నది. అక్టోబర్‌లో పండుగలు కొనసాగనున్నాయి. ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. పెట్రోల్ కార్లపై (1200సీసీ వరకు), డీజిల్ కార్లపై (1500 సీసీ వరకు) 18శాతానికి జీఎస్టీ తగ్గింది. అంతకంటే ఎక్కువ సీసీ కలిగిన వాహనాలపై 40శాతం.. ఇక ఎలక్ట్రికల్ వాహనాలపై కేవలం 5శాతం జీఎస్టీ పరిమితం చేయడంతో పరిశ్రమకు ఊతమిస్తుందని ఆటో ఇండస్ట్రీ భావిస్తున్నది.

## ఆధార్ అప్‌డేట్ చేసుకునే వాళ్లకు బ్యాడ్ న్యూస్.. పెరిగిన సర్వీస్ ఛార్జెస్





ఆధార్ అప్ డేట్ సర్వీసు ఛార్జీలనుఉడాయ్‌తాజాగా సవరించింది. పెరిగిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మనం ఎప్పటికప్పుడు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది.ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆధార్ అప్ డేట్ సర్వీసు ఛార్జీలను ఉడాయ్ తాజాగా సవరించింది. పెరిగిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి సెప్టెంబర్ 30, 2028 వరకు చెల్లుబాటు అవుతాయి. సర్వీసును బట్టి ఛార్జెస్‌లో మార్పులు ఉంటాయి. ఉడాయ్ సవరించిన ఆ సర్వీసు ఛార్జీలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం

## పండుగల వేళ పెరిగిన గ్యాస్ ధర.. కమర్షియల్ సిలిండర్‌పై రూ.15.50 వడ్డన..!




గ్యాస్ ధరలు వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. పండుగ వేళ గ్యాస్ భారం స్వల్పంగా పెరిగింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచినట్లు చమురు మార్కెటింగ్ కంపెనీలు తాజాగా ప్రకటించాయి. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరను రూ.15.50 మేరకు పెంచినట్టు ప్రకటించాయి.గ్యాస్ ధరలు వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. పండుగ వేళ గ్యాస్ భారం స్వల్పంగా పెరిగింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచినట్లు చమురు మార్కెటింగ్ కంపెనీలు తాజాగా ప్రకటించాయి. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరను రూ.15.50 మేరకు పెంచినట్టు ప్రకటించాయి. దాంతో వాణిజ్య సిలిండర్ ధర రూ.1595.50కి పెరిగింది. కీలక పండుగలకు ముందు వాణిజ్య సిలిండర్ గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడే హెటల్స్, రెస్టారెంట్లతో పాటు పలు రంగాలను ప్రభావితం చేయనున్నది. సవరించిన రేట్ల ప్రకారం.. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.15.50 పెరగ్గా.. ఢిల్లీలో, 19 కిలోల వాణిజ్య సిలిండర్ రూ.1,595.50 పెరిగింది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో రూ.1,547, చెన్నైలో రూ.1,754, కోల్‌కతాలో రూ.1,700కి పెరిగింది. ఇక 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు లేదు. దాంతో గృహ గ్యాస్ వినియోగదారులకు ఊరట లభించినట్లయ్యింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ముంబయిలో రూ.852.50, అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ, ప్రభుత్వ విధానాలు, పన్ను విధానంలో మార్పులు, డిమాండ్ సరఫరాల్లో సీజనల్ మార్పులు, భౌగోళిక రాజకీయ అంశాలు, ఆయిల్ కంపెనీలు ఖర్చులు ఆదాయం తదితర డొమెస్టిక్ గ్యాస్ ధరలను ప్రభుత్వం నియంత్రిస్తుండడంతో జనాలకు ఊరట కలుగుతున్నది. అయితే, వాణిజ్య సిలిండర్ల ధరలను మాత్రం ప్రతినెలా మారుతుంటాయి. ఒక్కో సందర్భంలో ధరలు తగ్గుతుంటాయి. అయితే, గత సెప్టెంబర్‌లో ధరలు పెరిగిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ధరలు పెరగడంతో హెటల్స్, క్యాటరింగ్ సేవలు తదితర వాణిజ్య సంస్థలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నారు. ఇవన్నీ రోజువారీ కార్యకలాపాల కోసం ఎల్‌పీజీపైనే ఆధారపడుతుంటాయి. సిలిండర్ ధర పెరగడంతో ఈ వ్యాపారాల నిర్వహణ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఖర్చులను వినియోగదారుల నుంచి రాబట్టేందుకు ధరలను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# నేహా శెట్టి పాట ఫ్లస్సయ్యిందా!




ఎడిటింగ్ లో తీసేసిన ఓజి ఐటెం సాంగ్ ని ఇటీవలే జోడించిన సంగతి తెలిసిందే. నేహా శెట్టి మీద బ్యాంకాక్ లో షూట్ చేసిన ఈ ప్రత్యేక గీతం వల్ల పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ప్రీ క్లైమాక్స్ కు ముందు పవన్ కళ్యాణ్ గాయపడితే ఇమ్రాన్ హష్మీ వచ్చే టైంలో దర్శకుడు సుజిత్ దీనికి ప్లేస్ మెంట్ ఇచ్చాడు. అయితే సీరియస్ గా జరుగుతున్న నెరేషన్ లో ఇది అడ్డం వస్తుందని భావించి ఫస్ట్ వెర్షన్ లో తీసేశారు. డీజే టిల్లు భామ ఆడిపాడినా ఎందుకు ఇంపాక్ట్ లేదంటే అందులో పవన్ కళ్యాణ్ డాన్స్ చేయడం లాంటివేవీ లేవు కాబట్టి. తమన్ కూడా మిగిలిన సాంగ్స్ రేంజ్ లో దీన్ని కంపోజ్ చేయలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏతావాతా చెప్పేదేంటంటే నేహా శెట్టి పాట వల్ల కలిగిన ప్రయోజనం పెద్దగా లేదు. అందుకే తను కూడా ఒకచోట తప్ప ఎక్కడా ఓజి గురించి చెప్పడం కానీ, పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ పంచుకున్నందుకు ఎగ్ జైట్మెంట్ చూపించడం కానీ ఏమి చేయలేదు. ఒకే ఫ్రేమ్ లో ఇద్దరు లేనప్పుడు తను మాత్రం ఏం చేస్తుంది. ఒక్కటి మాత్రం వాస్తవం. ఫ్లోకు అడ్డం వస్తాయని తీసేసిన పాటల వల్ల అమాంతం కలెక్షన్లు పెరగడం లాంటివి ఉండవు. దేవర, మిరాయ్ ఎంత పెద్ద హిట్టయినా తర్వాత యాడ్ చేసిన సాంగ్స్ వల్ల ఎక్కువ బెనిఫిట్ పొందలేకపోయాయి. ఒరిజినల్ గా లాక్ చేసిన వర్షన్లే బాగున్నాయని ఆడియన్స్ అనుకునేలా చేశాయి. సుహాస్ సీన్ తీసేయడం, అర్జున్ దాస్ ఫ్లాష్ బ్యాక్ అయ్యాక కాస్త ట్రిమ్ చేయడం లాంటివి కూడా కొంచెం మైనస్ అయ్యాయని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. సరే ఏదైతేనేం నేహా శెట్టిది బోనస్ గా ఫీలవ్వడం తప్ప ఎవరైనా చేయగలిగింది ఏమి లేదు. కాకపోతే మొదటిసారి ఓజి చూస్తున్న వాళ్లకు మాత్రం ఇదో స్పీడ్ బ్రేకర్ లా అనిపించడమే సమస్య.

# తట్టుకుని నిలబడుతున్న ఓజి



ఒకపక్క కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ పాజిటివ్ టాక్ వెల్లువలా సోషల్ మీడియాని ముంచెత్తుతున్నప్పటికీ ఓజి మేనియా దాన్ని తట్టుకుని నిలబడుతోంది. దసరా పండగని క్యాష్ చేసుకునే పనిలో ఉన్న ఓజస్ గంభీర ఇప్పటిదాకా సుమారు రెండు వందల అరవై కోట్ల గ్రాస్ దాటేసి ట్రిపుల్ సెంచరీ వైపు పరుగులు పెడుతున్నాడు. 2025 హయ్యస్ట్ గ్రాసర్ గా ఉన్న సంక్రాంతికి వస్తున్నాంని అఫీషియల్ గా దాటేందుకు పరుగులు పెడుతున్నాడు. బుక్ మై షోలో గంటకు ఇప్పటికీ పది వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం చూస్తుంటే పవన్ సునామి బాగానే వెళ్తోందని అర్థమవుతోంది. ముఖ్యంగా నైజాం వసూళ్లు భారీగా ఉన్నాయి.ఏపీలో పది రోజుల పాటు పెంచిన టికెట్ ధరలే కొనసాగించాలని డిస్ట్రిబ్యూటర్లు నిర్ణయించుకోవడంతో దాని ప్రభావం ఆక్యుపెన్సీల మీద పడుతోంది. మెయిన్ సెంటర్స్ లో పవన్ క్రేజ్ పుణ్యమాని చెల్లిపోతోంది కానీ బిసి కేంద్రాల్లో హౌస్ ఫుల్స్ ఆలస్యంగా జరుగుతున్నాయి లేదా మొత్తం సోల్డ్ అవుట్ చేయలేకపోతున్నాయి. ఒకవేళ తెలంగాణ తరహాలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ గరిష్ట ధరలే అమలులో ఉంటే ఓజి రన్ ఇంకా బలంగా ఉండేదని ట్రేడ్ టాక్. అయితే పెట్టుబడి కోణంలో చూసుకుంటే వేగంగా రికవర్ కావాలంటే పండగ టైంలో పెంపులు ఉంచేయక తప్పదు. అందుకే దాన్ని కంటిన్యు చేస్తున్నారు. వచ్చే వారం కూడా చెప్పుకోదగ్గ రిలీజులు లేవు కాబట్టి ఓజి అంత సులభంగా డ్రాప్ అవ్వకపోవచ్చు. ఒకసారైనా చూడొచ్చనే అభిప్రాయం కామన్ ఆడియన్స్ లో రావడంతో ఫుట్ ఫాల్స్ పెరుగుతున్నాయి. అయితే కాంతార చాప్టర్ 1 ప్రభావం లేదని కొట్టి పారేయడానికి లేదు. ఎందుకంటే ఫ్యామిలీ జనాలకు దీని రూపంలో ఇంకో ఛాయస్ దొరికింది.

# స్టార్ క్రికెటర్ సోదరి.. 'బిగ్‌బాస్'లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ



బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా 'బిగ్‌బాస్ 19' ఆగష్టులో మొదలైంది. హిందీలో కొనసాగుతున్న ఈ షో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంది. అయితే, ఈ షోలోకి భారత క్రికెటర్ అక్క వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తున్నట్లు బాలీవుడ్‌లో వైరల్ అవుతుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో పలు పోస్ట్‌లు కనిపిస్తున్నాయి. ఇండియన్ క్రికెటర్ దీపక్ చాహర్ సోదరి మాల్తీ చాహర్ హిందీ బిగ్‌బాస్-19లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఆమె మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి బాలీవుడ్ పలు సినిమాల్లో కూడా నటించింది.

సోషల్‌మీడియాలో ఆమె కంటెంట్ క్రియేటర్‌గా కూడా రాణిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మాల్తీకి సుమారు పది లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె 2014లో ఫెమినా మిస్ ఫోటోజెనిక్, మిస్ సుడోకు కిరీటాలను గెలుచుకుంది.

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన ఈ బ్యూటీ 2018లో అనిల్ శర్మ దర్శకత్వం వహించిన బాలీవుడ్ చిత్రం జీనియస్ ద్వారా రూబీనా పాత్రను పోషించింది. అరవింద్ పాండే దర్శకత్వం వహించిన రొమాంటిక్ డ్రామా ఇష్క్ పాష్మినా (2022)లో ఒమిషా పాత్రను పోషించి తన నటనా నైపుణ్యాలను మరింతగా ప్రదర్శించింది. అనేక బ్రాండ్లకు ప్రచారకర్తగా కూడా ఆమె పనిచేస్తోంది. ఇన్‌స్టాలో గ్లామరస్ ఫొటోలు, ఫ్యాషన్ పోస్ట్‌లతో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. 2018లో ఐపీఎల్ మ్యాచ్‌లో మిస్టరీ గర్ల్‌గా ఫేమస్ అయ్యింది. ఆ తరువాత ఆమె దీపక్ చాహర్ సోదరి అని ప్రపంచానికి తెలిసింది.

# స్క్రిప్ట్ వినకుండానే సినిమా ఒప్పుకున్నా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ మూవీ 'ఉస్తాద్ భగత్‌సింగ్'. ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా..రాశి ఖన్నా ఫొటోగ్రాఫర్ పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతుండగా.. ఇటీవల రాశిఖన్నా పాత్రకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తి అయినట్లు ప్రకటించింది. ఈ సినిమా ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశిఖన్నా ఆసక్తికర విషయాలు వెల్లడించింది. "ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం హరీష్ శంకర్ నాకు కాల్ చేసినప్పుడు నేను కథ వినకుండానే ఒకే చేశాను. పవన్ కళ్యాణ్ నటిస్తున్నారని చెప్పడంతో.. స్క్రిప్ట్ కూడా వద్దు అని చెప్పాను. ఉస్తాద్ భగత్‌సింగ్ కేవలం పవన్ కళ్యాణ్ గారి కోసమే చేశాను. చాలామందికి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఆయనతో సినిమా చేయాలనే డ్రీమ్ ఉంటుంది. నాకు కూడా అలాగే ఏండేది. నేను ఈ మూవీ చేయడంతో నా డ్రీమ్ ఫుల్ ఫిల్ అయింది. నేను పవన్ కళ్యాణ్ గారి గురించి చాలా విన్నాను. ఆయన స్వాగ్ అనుకోకుండా ఉంది. నిజంగా పవన్ గారితో పని చేయటం అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఆయనంటే చాలా ఇష్టం.. విపరీతమైన నాలెడ్జ్ కలిగి ఉన్నారు. ఆడియన్స్ అంటూ చాలా ఇష్టం. కొంతమందికి సినిమాలు అంటే పిచ్చి ఉంటుంది.. కానీ పవన్ కళ్యాణ్ గారికి జనాలు అంటే పిచ్చి" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# రాజు గారి గది 4 కూడా వచ్చేస్తోంది.. అయితే ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో అంటే!

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన A Divine Horror Begins ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తైన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన 'రాజు గారి గది' బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో 'రాజు గారి గది 2', 2019లో 'రాజు గారి గది 3' ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో 'శ్రీచక్రం' కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332